నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 14, జనవరి 2023 16 పేజీలు

# సామాజిక తనిఖీలో 11.65 లక్షలు రికవరీ

**122 మంది మెట్ల తొలగింపు**

**టీఏలకు కార్యదర్శులకు 20వేల ఫెనాల్టీ**



2లో...

**పెన్‌పహాడ్, జనవరి 13, ప్రభాతవార్త:** మండలంలోని 29 గ్రామాల్లో నవంబర్ 2019 నుండి మార్చి 2022 వరకు నిర్వహించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో గుర్తించిన 2051 పనులకు గాను 18కోట్ల 80 లక్షల 64 వేల 452 రూపాయల నిధులు మంజూరు కాగా 11 లక్షల 65వేల అవినీతి జరిగిందని ఈ సొమ్మును రికవరీ చెయ్యాలని ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించినట్లు డీఆర్డిఏ ఏపీడీ పెంటయ్య తెలిపారు. ఈ నెల 2 నుండి 11 వరకు



# సంక్రాంతి.. సందడేదీ!

2 లో..

**కనిపించని గంగిరెద్దుల విన్యాసాలు**

**వినిపించని హరిదాసుల కీర్తనలు**

**మారిన ప్రజల జీవన విధానం**

**ఎంతో విశిష్టత కలిగిన పండుగ**

**నేరేడుచర్లటౌన్, ప్రభాతవార్త:** మనకున్న పండుగలలో సంక్రాంతికి ఒక విశిష్టస్థానం ఉంది. గ్రామీణులు ఆనందంగా జరుపుకునే పెద్ద పండుగ. గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు, విచిత్ర వేషాలలో కనిపించే బుడబుక్కలవారు దర్శనమిచ్చేవారు. కానీ ప్రస్తుత కంప్యూటర్ యుగంలో కాలక్రమేణా ఇవి కనుమరుగవుతుండటంతో పల్లెలలో సంక్రాంతి సందడి కనిపించడం లేదు. కుటుంబ సభ్యులంతా ఒక చోట చేరి ఆనందంగా గడిపే పెద్ద పండుగ. కొత్త అల్లుళ్లు, కూతుళ్లు, కోడళ్లతో, మనుమలు, మనవరాళ్లతో సందడి సందడిగా, సరదాగా సాగే సంక్రాంతి పండుగ, వృత్తి రీత్యా సుదూర ప్రాంతాలలో జీవనం కొనసాగిస్తున్న కుటుంబసభ్యులు కలవలేకపోవడంతో గృహాలలో సైతం సంక్రాంతి సందడి కరువైంది. కంప్యూటర్లు, టివిలు, సోషల్ మీడియా ప్రభావంతో సంక్రాంతి సెలవులు ప్రారంభమైనప్పటికీ విద్యార్థినీ, విద్యార్థులు, యువతీ యువకులు గాలి పటాలు ఎగురవేసే స్థితిలో లేరు.





2లో...

# ఘనంగా పెద్దగట్టు జాతర

**అధికారులు పనులను నిబద్ధతతో చేపట్టాలి**

**రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి**

**సూర్యాపేట, జనవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రెండో అతి పెద్ద జాతరగా పేరొందిన పెద్దగట్టు జాతర పనులను అధికారులు నిబద్దతతో చేపిట్టి జాతరను విజయవంతం చేయాలని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వచ్చే నెల ఫ్రిబవరి 5 నుండి 9 వరకు నిర్వహించే శ్రీ లింగమంతుల స్వామి జాతర పనుల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్‌తో కలిసి సమీక్షించారు.

# గోదాదేవి కల్యాణం నిర్వహణకు ఏర్పాట్లు

**నేటితో ముగియ నున్న ధనుర్మాసం**

**నడిగూడెం, ప్రభాతవార్త :** ధనుర్మాసంలో భాగంగా నేడు గోదాదేవి కళ్యాణాన్ని ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు వైష్ణవ ఆలయాల్లో ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఆలయాల కమిటీల సభ్యులు కళ్యాణాన్ని భక్తులు కన్నుల విందుగా తిలకించేందుకు సౌకర్యాలు కల్పించారు. భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు రానున్న నేపథ్యంలో ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు. గోదాదేవి కళ్యాణంతో ధనుర్మాస వేడుకలు ముగియనున్నాయి.

డిసెంబర్ 16న ధనుర్మాస వేడుకలు వైష్ణవ ఆలయాల్లో ప్రారంభించారు. నెల రోజుల పాటు రోజుకొక పాశురం చొప్పున 30 పాశురాలు ఆయా ఆలయ అర్చకులు ఎంతో భక్తిశ్రద్ధలతో చేపట్టారు. భక్తులు కూడా వేకువజామున ఆలయాలను సందర్శించి గోదాదేవి కృపకు పాత్రులయ్యారు. తిరుప్పావై, కూడారై

2 లో..



# పెద్దగట్టు పేలుళ్ళు, క్రషర్ తొలగింపు విషయంలో ఘర్షణ

**అఖిల పక్షాల మీడియా సమావేశంపై దాడులు**

**ఇరువర్గాల తోపులాట**

**ఆత్మకూర్‌ఎస్, జనవరి 13, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో పెద్దగటు పేలుళ్లు, క్రషర్‌ను తొలగించాలంటూ అఖిలపక్ష శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించింది. కాగా క్రషర్ యజమాని కొణతం సత్యనారాయణరెడ్డి అనుచరులతో అఖిలపక్ష నాయకులపై దాడికి పాల్పడ్డాడు.



2 లో..

# సంక్రాంతి సందడేదీ!

**(మొదటి పేజీ తరువాయి..)**

**సంక్రాంతి విశిష్టత..**

ఈ సం క్రాంతి పర్వదినాలలో వచ్చే సంక్రాంతిని మకర సంక్రాంతి అంటారు. సంక్రాంతి అంటే సంక్రమణం, మనకు మొత్తం 12 రాశులు న్నాయి. సూర్యుడు ఒక రాశినుండి మరో రాశిని మారడాన్ని సంక్రమణం అంటారు. మకరసంక్రమణం వరకు దక్షిణాయనం, దక్షిణానికి వెళ్లిన సూర్యుడు భూమధ్యరేఖనుదాటి ఉత్తరదిశకు రావడం ఉత్తరాయణం, మకర సంక్రమణంలో ఉత్తరాయణం ప్రారంభమవుతుంది. సూర్యుడు ధనురాశి లోకి ప్రవేశించగానే సంక్రాంతి నెలగా చెపుతారు. అంతేగాకుండా నారా యణ జన్మనక్షత్రం శ్రవణం, ఆ నక్షత్రం మకరరాశికి చెందింది. ఆరాశిలోకి సూర్యుడు రావడం చేత మకర సంక్రాంతి మరింత విశేషమైంది. ఆనాటి నుండి మహిళలు ముత్యాల ముగ్గును ఇంటి ముందర వేసి అలంకరిస్తారు. మకరరాశిలోకి సూర్యడు ప్రవేశించే రోజైన మకర సంక్రాంతి వరకు ముగ్గులు, గొబ్బెమ్మలతో వాకిళ్లను శోభాయమానంగా ఉంచుతారు. శ్రీహరి భక్తురాళ్లయిన గోపికలంతా ఒకప్పుడు భూలోకవాసి అని,ప్రస్తుతం తమ హరిసేవ కారణంగా ఆదిత్య మండలంలో ఉన్నారని తెలియజేయడానికే నేలమీద చుక్కలని ఆ చుక్కలన్నింటిని కలిపి ముగ్గులను, ఆముగ్గు మధ్య సూర్యుడిని గుర్తించేలా మధ్య గుడిని కుంకుమతో నిం పుతారు. ఆ చుక్కలు నక్షత్రాలకు సంకేతం. ఆ ముగ్గుల్లో బియ్యపుపిండి, నవధాన్యాలు, రేగులు ఉంచుతారు. త ద్వారా ధనరాశులతో తమ ముంగిళ్లు సదా సమృద్ధిగా ఉండాలని వాంఛిస్తారు. సంక్రాంతి మొదటిరోజు భోగిపేరిట, రెండవ రోజు నిండుపండుగ, మూడవరోజు కనుమ పండుగ చేసుకోవడం ఆనవాయితీ. భోగి పండుగకు సం బంధించి పురాణగాథ ఒకటి ఉంది. గోదాదేవి ధనుర్మాసంలో రోజు స్తోత్రం చదువుతూ ఉండేదని, ఆమె శ్రావ్య గానాన్ని రంగనాథుడు విని ముగ్ధుడై దేవాలయంనుండి ఆమె వద్దకు వచ్చి సకల భోగాలను ఆమెకు సమర్పించాడని,భోగాలను గ్రహించిన రోజు కాబట్టి భోగి అయిందని పురాణం చెపుతుంది. ఆరోజు భోగిమంటలు వేస్తారు. కొందరు చిన్నపిల్లలకు బోగిపండ్లు తలపై పోయడంతో పిల్లలకు సర్వశరీరం జ్ఞానమయమై ఉండుగాక అనే అర్థం వచ్చే దీవెన ఉంది. బొమ్మల కొలువు చేసి ఆనందిస్తారు. దీనిని పెద్దల పండుగ అనికూడా అంటారు. చనిపోయిన వారికిభక్తితో వారికి ఇష్టమైన ప్రసాదాలు, దుస్తులు పెట్టి పూజిస్తారు. కనుమరోజు పశువులను పూజిస్తారు. ధర్మస్వరూపమైన ఎద్దు మన ఇండ్ల ముందుకువచ్చి ధర్మాన్ని ఆచరించవలసిందని బోధించి వెళ్లింది కాబట్టి మనల్ని మనం రక్షించుకోవడానికి ధర్మాచరణ తప్పనిసరి. ఆర్థిక పరిస్థితులు, మారుతున్న జీవనవిధానం, పండుగలు చేసుకునే తీరులో చాలామటుకు మార్పులు తెచ్చినా సంక్రాంతి కళ మాత్రం గ్రామీణుల్లో, పట్టణ వాసుల్లో కొద్దో గొప్పో ప్రస్ఫుటమవుతుంది.

# ఘనంగా పెద్దగట్టు జాతర

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాతో పాటు ఇతర జిల్లాలు నుండి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున జాతరలో ఎక్కడకూడా ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా అధికారులు నిబద్ధతతో నిర్దేశించిన సమయానికి అన్ని పనులు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణకు రూట్ మ్యాప్ ప్రకారం పటిష్ట చర్యలు చేపట్టాలని అలాగే బస్టాండ్ ప్రాంతంలో యూటర్న్ ద్వారా బస్సులు వచ్చి వెళ్లే విధంగా ఉండాలని మంత్రి తెలిపారు. గుట్టచుట్ట ఉన్న రైతుల భూములను స్వాదీనం చేసుకొని ముందుగా రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించి చదును చేయించాలని మంత్రి ఆదేశించారు. పక్కన ఉన్న చెరువులో నీరు అధికంగా ఉన్నందున భక్తులు చెరువులోకి వెళ్లకుండా బారికెట్లు ఏర్పాటు చేసి నిరంతరం నిఘా ఉండాలని మంత్రి అధికారులకు ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ యస్. మోహన్‌రావు, పెద్దగట్టు చైర్మన్ కోటి సైదులుయాదవ్, ఆర్‌డిఓ రాజేంద్రకుమార్, సీఈఓ సురేష్, సీపీఓజ వెంకటేశ్వర్లు, పీఆర్ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్అండ్‌బి ఈఈ యుకుబ్ తదితరులు పాల్గొన్నారు.

# గోదాదేవి కళ్యాణ నిర్వహణకు ఆలయాల్లో ఏర్పాట్లు

**(మొదటి పేజీ తరువాయి..)**


కార్యక్రమాలను నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కన్నులవిందుగా తిలకించారు. ఈ నెల 2న ధనుర్మాసంలో భాగంగా ముక్కోటి ఏకాదశి కార్యక్రమాన్ని కూడా వైష్ణవ ఆలయాల్లో చేపట్టగా భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. నెల రోజులుగా వైష్ణవ ఆలయాల్లో చేపడుతున్న కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని భక్తిపారవశ్యాన్ని చాటుకున్నారు. గోదాదేవికి నిత్యం మంగళహారతులు ఇచ్చారు. గాజులతో పూజలు కూడా చేపట్టారు. నేడు కళ్యాణాన్ని నిర్వహిస్తుండగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొననున్నారు. గోదాదేవి శ్రీ విష్ణు చిత్తులకు పూలతోటలో లభించిన కుమార్తె. విష్ణు చిత్తుల దంపతులు గోదాదేవిని అల్లారు ముద్దుగా పెంచుకున్నారు. యుక్త వయస్సు వచ్చిన తరువాత గోదాదేవి రంగనాథుడిని పతిగా పొందాలని తలచింది. విష్ణు చిత్తుల వారు రోజూ స్వామి వారికి పూలమాలలు అలంకరణగా తీసుకెళ్లేవారు. గోదాదేవి ముందే ధరించి తరువాత స్వామి వారికి పంపించేది. ఈ రహస్యం ఆమె తండ్రి అయిన విష్ణు చిత్తుల వారికి తెలిసింది. ఎంతో దుఃఖించి స్వామి వారికి మాలధారణ చేయలేదు. దీంతో స్వామి చిన్నబోతాడు. దీనికంతటికి తన కుమార్తె తప్పిదమే కారణమని బాధపడుతుంటే రంగనాయక స్వామి విష్ణు చిత్తులతో అదేమిలేదని పేర్కొంటారు. ఇక ప్రతి రోజు తనకు గోదాదేవి ధరించిన మాలాధారణే కావాలని తెలిపాడు. దీంతో విష్ణు చిత్తుల వారు అదే విధంగా చేస్తారు. అనంతరం గోదా అమ్మవారు తోటి బాలికలతో కలిసి తిరుప్పావై వ్రతాచారణ చేస్తారు. అనంతరం స్వామి వారి ఆదేశానుసారం గోదాదేవికి, రంగనాథస్వామికి వివాహం జరుగుతుంది. దీంతో గోదాదేవి ఎంతగానో సంతోషపడుతుంది. గోదాదేవి వ్రతాచారణ సమయంలో పఠించిన తిరుప్పావై ఎంతో ప్రసిద్ది చెందినది. దీనిని ధనుర్మాసంలో ప్రతి రోజు వైష్ణవ ఆలయాల్లో రోజుకొక్క పాశురం చొప్పున పఠిస్తారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని కన్నుల విందుగా తిలకించి అమ్మవారి కృపకు పాత్రులవుతారు.

**ప్రారంభమైన సంక్రాంతి పతంగుల సందడి:**

సంక్రాంతి పర్వదినం వస్తుందంటే ఇళ్ల ముందు గొబ్బెమ్మలు, రంగు రంగుల సంక్రాంతి ముగ్గులు, హరిదాసుల గంగిరెద్దులతో ఇళ్ల ముందే దర్శనమిస్తారు. ఎంతో సంతోషకరమైన ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంటుంది. అంతే కాకుండా పిల్లలు రంగు రంగుల పతంగులను ఎగురవేస్తూ సందడి చేస్తారు. ఇప్పటికే మార్కెట్‌లో పతంగులను కొనుగోలు చేసుకున్నారు. రంగు రంగుల పతంగులు అందుబాటులో ఉండడంతో కొనుగోలు చేసుకుని ఎగురవేసేందుకు సిద్ధమయ్యారు. మూడు రోజుల పాటు విశాలమైన స్థలాల్లో, మిద్దెలు, భవనాలు ఎక్కి పిల్లలు పతంగులతో సందడి చేయడం కనిపిస్తుంది. సంక్రాంతి సెలవులు ప్రకటించడంతో పిల్లలంతా పతంగుల సంబరాల్లో మునిగి తేలుతున్నారు. ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా విద్యుత్‌శాఖ అధికారులు కూడా పలు సూచనలిస్తున్నారు. మిద్దెలు, మేడలు ఎక్కినప్పుడు విద్యుత్ తీగలకు తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఈ విషయంలో తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించాలని విద్యుత్‌శాఖ అధికారులు కోరుతున్నారు. ఎక్కడ చూసినా రంగు రంగుల పతంగులు దర్శనమిస్తున్నాయి. ఇదిలా ఉండగా సంక్రాంతి సందర్భంగా మహిళలు సంప్రదాయమైన దుస్తులను ధరిస్తారు. వివిధ రకాల డిజైన్లతో కూడిన బంగారు ఆభరణాలను కూడా ధరించి కుటుంబ సభ్యులు, బంధువుల మధ్య ఆనందోత్సాహాలతో సంక్రాంతి వేడుకలను జరుపుకుంటారు. వాకిళ్లలో రంగు రంగుల ముగ్గులను వేసేందుకు సంబంధించిన సామాగ్రిని కొనుగోలు చేసుకుని సిద్ధంగా ఉంచారు. మూడు రోజుల పాటు ఇళ్ల వాకిళ్లలో రంగు రంగుల ముగ్గులు దర్శనమివ్వనున్నాయి.

# సామాజిక తనిఖీలో ॥లక్షల 65 వేల రికవరీ

**(మొదటి పేజీ తరువాయి..)**



గ్రామాల్లో సామాజిక తనిఖీ బృందం తనిఖీలు నిర్వహించి గురువారం రాత్రి 2 గంటల వరకు ఇంచార్జి ఎంపీడీవో బాణాల శ్రీనివాస్ అధ్యక్షత నిర్వహించిన 13వ విడత మండల సామాజిక తనిఖీ ప్రజావేదిక వెల్లడించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ 15 కోట్ల 34 లక్షల 64 వేల 676 రూపాయలు కూలీల వేతనాల చెల్లింపు 3 కోట్ల 62 లక్షల 92వేల 865 రూపాయలు మెటీరియల్ చెల్లింపులు జరిగాయని అన్నారు. అదేవిధంగా గ్రామ పంచాయితీ రికార్డుల పర్యవేక్షణ, జాబ్ కార్డుల సమీకరణ, సెగ్రిగేన్ షెడ్‌సల్లో ఫోటో మ్యాపింగ్ సరిగా లేకపోవడంతో ఉపాధి సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులకు 20 వేల పెనాల్టీ విధించడం జరిగిందని తెలిపారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనులకు రానివారికి మాస్టర్లు వేయడంలాంటి కారణాలతో మండలంలోని అన్ని గ్రామాల్లో 122 మంది మెట్లను తొలగించినట్లు వెల్లడించారు. రంగయ్యగూడెం గ్రామంలో 15 మంది మెట్లకు గాను అందరిని తొలగించిన నూతన మెట్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని కూలీలను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మామిడి అనిత అంజయ్య, పీఏసీఎస్ చైర్మన్‌లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, అమ్ముడ్సమెన్ లచ్చిరాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దగట్టు పేలుళ్లు, క్రషర్ తొలగింపు విషయంలో ఘర్షణ

**(మొదటి పేజీ తరువాయి..)**

ఇరువర్గాల మధ్య తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. గత రెండేళ్లుగా పెద్దగుట్టపై అనుమతులు లేకుండా పేలుళ్లు నిర్వహించడంతో ఇళ్లు పంట పొలాలు పాడవుతున్నాయని జిల్లా స్థాయి అధికారులతో పాటు కోర్టును అఖిలపక్ష నాయకులు ఆశ్రయించారు. కొద్దిరోజులు స్టే ఇచ్చిన కోర్టు ఇటీవల స్టేను ఎత్తివేసింది. దాంతో ఆగిపోయిన క్రషర్ తిరిగి ప్రారంభించారు. పెద్దగుట్టపై మళ్లీ పేలుళ్లు ప్రారంభిచడంతో అఖిలపక్షాల నాయకులు తిరుగుబాటుకు సిద్ధమయ్యారు. శుక్రవారం స్థానిక బస్టాప్‌లో అక్కడ పక్షాల ఆధ్వర్యంలో పెద్దగట్టు పేలుల్లు గ్రామ అభివృద్ధి కార్యక్రమాలపై అఖిలపక్షం మీడియా సమావేశం నిర్వహించారు. బీజేపీ, కాంగ్రెస్, సీపీఐ ఎంల్ న్యూడెమోక్రసీ, నాయకులు సమావేశంలో మాట్లాడుతుండగా క్రషర్ యజమాని కొనతం సత్యనారాయణరెడ్డి తన అనుచరులతో వచ్చి అఖిల పక్షాల నేతలపై దాడికి పాల్పడ్డారు. ఇరువర్గాల మధ్య తోపులాట ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. పోలీసులు ఇరు వర్గాలను సర్ది చెప్పి పంపించారు.

**అధికారాన్ని అడ్డంపెట్టుకొని దాడులు చేస్తే సహించేది లేదు:**

అధికారి పార్టీని అడ్డం పెట్టుకొని తగలపక్షాలపై దాడులకు పాల్పడితే సహించేది లేదని అఖిలపక్షాల నేతలు హెచ్చరించారు. ప్రభుత్వం భూమిని ఆక్రమించి క్రషర్ ఏర్పాటు చేయడమే కాకుండా ఇష్టా రాజ్యంగా పెద్దగుట్టపై పేలుళ్లు నిర్వహిస్తే ఊరుకోమని అఖిల పక్షాల నేతలు తెలిపిఆరు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తంగేళ్ల వీరారెడ్డి, చిలుముల గోపాల్‌రెడ్డి, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పందిరి రాంరెడ్డి, మాదవరెడ్డి, న్యూడెమోక్రసీ నాయకులు దేగల వెంకటకృష్ణ, పోరెండ్ల దశరథ, రైతులు పందిరి శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణారెడ్డి విసవరం రాంరెడ్డి, వెంకటనర్సింహారెడ్డి, గిల కత్తుల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ అందత్వ నివారణ కోసం కంటివెలుగు

**- ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని**

**- ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి13:*

ఈ నెల 18 నుంచి జరిగే కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో సంపూర్ణ అంధత్వ నివారణ కోసం రెండవ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో కంటివెలుగు ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, వైద్యరంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఆరోగ్య తెలంగాణ సీఎం కేసీఆర్ లక్ష్యమని, జీవిస్తూ రక్తదానం, మరణిస్తూ నేత్రదానం అనే నినాదంతో సీఎం కేసీఆర్ ముందుకెళుతున్నారని, ఆయన అడుగుజాడల్లో మనమంతా భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటివెలుగు కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివకుమార్, నేత్రవైద్యాధికారి సంజీవరావు, టీఆర్ఎస్‌పార్టీ మండలాధ్యక్షులు ముత్యం బాబు, పట్టణ అధ్యక్షులు అడపా అప్పారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా రామయ్య విలాసోత్సవం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:*

భారతదేశంలోనే దక్షిణ అయోధ్యగా పిలువబడే భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీవైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాలలో భాగంగా విలాసోత్సవాలు శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామంలోని సెయింటెన్స్ స్కూల్ ప్రక్కన శ్రీ గోకులరామంలో మండపంలో ఘనంగా నిర్వహించారు. శ్రీస్వామి వారు ఆలయం నుండి స్వామి వారి ఉత్సవమూర్తులను మేళతాళాలతోను, కోలాట నృత్యాలతో, బాణాసంచా వేడుకలతో అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో ఊరేగింపుగా బయలుదేరి భద్రాచలం పురవీధుల మీదుగా భక్తులకు దర్శనమిస్తూ ప్రత్యేక పల్లకీలో పురుషోత్తపట్నంలో ఏర్పాటు చేసిన మండపంనకు చేరుకున్నారు. పూజాకార్యక్రమాల అనంతరం తీర్థప్రసాదాలు భక్తులు అందజేశారు. మొదలు నుండి చివరి వరకు అత్యంత భక్తి శ్రద్ధలతో భక్తుల కోలాహల నడుమ జరిగింది. స్వామి వారిని భక్తులతో పాటు గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, గాదె మాధవరెడ్డి, పరిమి సోమశేఖర్, గాలి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం

**...... శాసన సభ్యులు రవీంద్రకుమార్**



సురేష్‌గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొండేటి మల్లారెడ్డి, వైస్ చైర్మన్ రహత్ అలీ, కుంభం శ్రీశైలం గౌడ్,గెలమోని శ్రీను, బొడ్డుపల్లి కృష్ణ ,మూడావత్ జయప్రకాష్ నారాయణ, రామకృష్ణ ,విటల్‌రెడ్డి, నేనావత్ కళ్యాణ్, గద్దర్ శ్రీను, ఈశ్వరయ్య,తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ,13జనవరి,ప్రభాతవార్త: ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరమని దేవరకొండ శాసన సభ్యులు , బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా 77మందికి మంజూరైన 33లక్షల 65వేల సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు సిఎం కెసిఆర్ ఆపద్బాంధవుడని అన్నారు. ముఖ్యమంత్రి అందజేస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సిఎంఆర్ఎఫ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది నిరుపేదల ప్రాణాలు నిలబడ్డాయని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, జెడ్పిటిసి మారుపాకుల అరుణ

# గోపాల్ మృతి బాధాకరం

**.... ఎమ్మెల్యే రవీంద్రకుమార్**

దేవరకొండ,13జనవరి,ప్రభాతవార్త:



మండలంలోని అమ్మాటివానిగూడెం గ్రామ పంచాయితీ పరిధిలోని కొత్త బాయి తండాకు చెందిన రమావత్ గోపాల్ మృ బాధకరమని దేవరకొండ శాసన సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.శుక్రవారం గోపాల్‌మృత దేహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంకట మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, జెడ్పిటిసి మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్, సర్పంచ్ మాచర్ల అంజయ్య, వాడిత్యడిప్ల, బొడ్డుపల్లి కృష్ణ, అదరపు కృష్ణ, సైదులు ,సోమ్లా, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

# చెరుకుపల్లి శ్రీశ్రీ శంభులింగేశ్వరాలయంలో .... ప్రతిష్టామహోత్సవం

కేతపల్లి,13జనవరి,ప్రభాతవార్త: మండలంలోని చెరుకుపల్లి గ్రామ శ్రీశ్రీ శంభులింగేశ్వర స్వామి దేవాలయంలో ఫిబ్రవరి 7నుండి ప్రతిష్టా మహోత్సవాలు 9వ తేదీవరకు జరుగనున్నట్లు గ్రామ సర్పంచ్ బొస ప్రసాద్ దేవాలయ కమిటి అధ్యక్షుడు మందడి యుగేందర్‌రెడ్డి తెలిపారు. ఆలయంలో జీవ ధ్వజ, శిఖర,శ్రీగణపతి,శ్రీ శ్రీ సుబ్రమణ్యేశ్వర, శ్రీనందీశ్వర, ఆదిత్యాధి నవగ్ర శ్రీరామాలయ ప్రతిష్టలు నూతన దేవాలయంలో వేద బ్రాహ్మ ణోత్తములచే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 7 గణపతి పూజ ,అఖండ దీపారాధన, పురవీధులగుండా విగ్రహాల ఊరేగింపు, 8నమంటప పూజలు, గ్రామ బలిహరణ, కుంకుమార్చనలు, మంత్ర పుష్పం, తీర్థప్రసాద వితరణ,9గురువారం కళాహోమాలు, యంత్ర ప్రతిష్ట, మూర్తి , ప్రాణ ప్రతిష్టలు, మహా పూర్ణా హుతి, వేద ఆశీర్వచన కార్యక్రమాలతో పాటు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు గ్రామ పురోహితులు పగిడిమర్రి శ్రీనివాస్ శర్మ పర్యవేక్షణలో వారణాసి ఉదయబాస్కర శర్మ ఆధ్వర్యంలో నిరవహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలరని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి ఉపాధ్యక్షులు లగిశెట్టి లక్ష్మినారాయణ,పులుసు జానయ్య, పెద్ద బొస్కొ రాములు, అల్లి యాదయ్య, తాళ్ల రాంబాబు, కార్యదర్శులు బందారు వేణు,ఉప కార్యదర్శులు బొప్పిడి ధనుంజయ రెడ్డి,వల్లపు శ్రీను, కుంచం లింగయ్య, కోశాధికారులు లగిశెట్టి సంతోష్, ఉప కోశాధికారి కట్కోజు సైదాచారి, బయ్య నాగరాజు, లంకల సీతారాంరెడ్డి,కార్యనిర్వాహకులు పిట్టల వెంకన్న, పోకల శ్రీను, గణపురం సత్యం, ఎస్‌కె అజ్జుబాయి,బయ్యా నగేష్; కపర్తి వెంకటయ్య, దామోర్ల సైదులు, పొదిల గిరి ఉన్నారు.

# పద్మావతి కాలనీలో సంక్రాంతి సంబరాలు



నల్లగొండ కల్చరల్,13జనవరి,ప్రభాతవార్త: నల్లగొండ పట్టణ పరిధిలోని పద్మావతి కాలనీలో కాలనీవాసులు సంక్రాంతి సంబరాల్లో భాగంగా శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు.వార్డు కౌన్సిలర్ వేణుగోపాల్‌రెడ్డి ,కాలనీ పెద్దలు ముఖ్య అతిధిగా హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ పోటీలలో 33మంది మహిళలు, యువతులు, బాలికలు పాల్గొనగా ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులుగా చీరలు అందజేశారు.మరో 2 కన్సోలేషన్ బహుమతులు, పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి గిఫ్టులను అందించారు. ప్రముఖ కవి , రచయిత వేణు సంకోజ్, ఏచూరి శైలజ, చింతల అమరావతి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ పోటీల్లో పద్మావతి కాలనీకి చెందిన బి. పావని ప్రథమబహుమతిని, కె. శారద ద్వితీయ, తృతీయ బహుమతిని కె. మహాలక్ష్మి సొంతం చేసుకున్నారు. 2 కన్సోలేషన్ బహుమతులను ఆర్ ఇందిర, పి. మాధవిలు అందు కోగా, ఫస్ట్ ప్రైజ్‌గా 5వేల విలువైన పట్టుచీరను క్రాంతి పోస్టు యూట్యూబ్ చానల్,ద్వితీయ బహుమతిగా 3వేల విలువైన చీరను శ్రీఅధిర చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, మూడవ బహుమతిగా 41వ వార్డు కౌన్సిలర్ వేణు గోపాల్‌రెడ్డి స్పాన్సర్ చేశారు. 2కన్సోలేషన్ ప్రైజులను డిప్యూటి ఎమ్మార్వో నూల శంకర్, పార్టీసిపేషన్ ప్రైజులను డాక్టర్ గణేష్ స్పాన్సర్ చేశారు. అనంతరం మహిళలకు నూల శివప్రసాద్ ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

# సీనియర్ రిపోర్టర్ సురేందర్ మృతి

**.....సంతాపం తెలిపిన ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు**



కొండమల్లేపల్లి,13జనవరి,ప్రభాతవార్త: కొండమల్లేపల్లి ఆంధ్రజ్యోతి సీనియర్ రిపోర్టర్, ఫోటోగ్రాఫర్, మున్నూరుకాపు నల్లగొండ జిల్లా కోశాధికారి సంపెంగల సురేందర్ అనారోగ్యంతో మృతి చెందారు. సురేందర్ మృతి పలువురు ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, కొండమల్లేపల్లి ప్రెస్ క్లబ్ అసోసియేషన్ సంతాపం తెలిపారు. గత 15 సంవత్సరాలుగా కొండ మల్లేపల్లి ఆంధ్రజ్యోతి రిపోర్టర్‌గా పనిచేస్తున్నారు. అందరితో కలివిడిగా ఉండే మంచి వ్యక్తి అని,అతి చిన్నవయసులో అనారోగ్యంతో సురేందర్ మృతి చెందం బాధాకరమని అన్నారు.అందరితో ఆప్యాయంగా ఉంటూ ఏ క్షణంలోనైనా నేనున్నానని ముందుండి మండల కేంద్రంలో అందరితో అనురాగం, ప్రేమాప్యాయాలతో ఉండేవారని అన్నారు. రిపోర్టర్‌గా సమస్యలను వెలుగులోకి తీసి సమాచారం రాసేవారని అలాంటి వ్యక్తి మరణం ఎంతో బాధాకరమని, సంపెంగల సురేందర్ ఆత్మకుశాంతికలగాని కొండమల్లేపల్లి ప్రెస్ క్లబ్ అసోసియేషన్ సంతాపం తెలిపారు. సురేందర్ మృతి విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ , మాజి ఎమ్మెల్యే బాలు నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేతావత్ బిల్యా నాయక్‌లు విచారం వ్యక్తం చేశారు. సురేందర్ మృతి పట్ల కొండమల్లేపల్లి సిఐ రవీందర్, ఎస్ఐ నారాయణరెడ్డి, ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి,వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, జెడ్‌పిటిసి సలహాదారు పసునూరు యుగేందర్‌రెడ్డి,రైతు బంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, ఉపసర్పంచ్ గంధం సురేష్, మేకల శ్రీనివాస్ యాదవ్, గుండెబోయిన లింగం యాదవ్, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు సంతాపం వ్యక్తం చేశారు.

# పండక్కి ఊరెళుతున్నారా..జాగ్రత్త

**....ఎస్ఐ రామ్మూర్తి**

అడవిదేవులపల్లి,13జనవరి,ప్రభాతవార్త:



మండల ప్రజలు ఇళ్లకు తాళాలు వేసి ఊరెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రామ్మూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమన మాట్లాడుతూ వీలైనంత మేరకు ఇంట్లో విలువైన వస్తువులు, నగదు, బంగారు ఆభ రణాలు పెట్టవద్దని, వాటిని బ్యాంకు లాకర్‌లో, బద్రత ఉన్నచోట దాచుకోవడం ఉత్తమమని తెలిపారు. ఇంటిముందు తలుపులకు సెంట్రల్ లాక్ వేసి బయటకు పెట్టుకోవద్దని, ఇంటి తలుపుల ముందు చెప్పులు ఉంచాలని, బయటికి లోపలి నుండి తాళం వేయాలని సూచించారు. ఇంటి బీరువాలో ఎట్టి పరిస్థితుల్లో నగదు ,బంగారం పెట్టవద్దని , ఊరికి వెళ్లేటప్పుడు మీకు నమ్మకమైన వారికి లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు, బయటకు వెళ్లేటప్పుడు, వాకిట్లో ముగ్గు వేసేటప్పుడు మెడలోని బంగారు ఆభరణాలు జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు. అదేవిదంగా, ఇంట్లో , కాలనీలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని , మీ గ్రామాలలో కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లైతే డయల్ 100కు కాల్ చేసి తెలపాలని ప్రకటనలో తెలిపారు.

# సురేందర్ మృతి బాధాకరం

**....పత్రికారంగానికి తీరని లోటు**

**..... ఎమ్మెల్యే రవీంద్రకుమార్**

కొండమల్లేపల్లి,13జనవరి,ప్రభాతవార్త:



కొండమల్లేపల్లి మండల ఆంధ్రజ్యోతి రిపోర్టర్ సంపెంగల సురేష్ మృతి బాధాకరమని దేవరకొండ శాసన సభ్యులు , బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.శుక్రవారం ఆయన సురేందర్ మృత దేహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు.సురేందర్ మృతి పత్రికారంగానికి తీరని లోటని అన్నారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట స్థానిక సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్,రైతు బంధు అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, జెడ్‌పిటిసి సలహాదారు పసునూరి యుగేందర్‌రెడ్డి, మాజి ఎంపిపి మేకల శ్రీనివాస్‌యాదవ్, ఉప సర్పంచ్ గంధం సురేష్,ఎలిమినేటి సాయి , వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి వైద్యానికి ఆర్థిక సహాయం

చింతపల్లి,13జనవరి,ప్రభాతవార్త:



చింతపల్లి మండలం కుర్మేడ్ గ్రామానికి చెందిన గోరంటి నరేష్,విజయ దంపతులకు పుట్టిన వారంరోజుల పాప ఊపిరితిత్తులవ్యాధి, మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతోంది. ప్రస్తుతం ఈ చిన్నారి ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతోంది. కాగా ఇప్పటికే వారు 5లక్షల రూపా యలు వైద్యంకోసం ఖర్చు చేయగా, దాతల సహాయం కోరగా, ఫ్రెండ్స్ గ్రూప్ ఆఫ్ సోషల్ సర్వీస్ చైర్మన్ వందిరి జ్యోతి వెంకన్న చిన్నారి వైద్య ఖర్చుల నిమిత్తం శుక్రవారం ఆసుపత్రికి వెళ్లి రూ.13.250అందజేశారు. కార్యక్రమంలో కేతనాథ్ స్వామి, శేర్పల్లి కళ్యాణి, సుమద్రాల వెంకన్న, కుమ్మనేని ఆంజనేయులు, ఆలంపల్లి పద్మ, తదితరులు ఉన్నారు

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

**..... దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్**

చందంపేట,13జనవరి,(ప్రభాతవార్త):



క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం చందంపేట మండలం గన్నేర్లపల్లి గేట్ వద్ద నిర్వహించిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు రమావత్ లాలునాయక్ స్మారక క్రికెట్ టోర్నమెంటులో గెలుపొందిన విజేతలకు ఎమ్మెల్యే బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలలో ప్రతి ఒక్కరూ రాణించాలని, రేపటి తరానికి క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని అన్నారు.ప్రతి ఒక్కరూ క్రీడలపైఆసక్తి పెంచుకోవాలని, క్రీడాకారులకు కళాకారులకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ముత్యాల సర్వయ్య, రైతుబంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, జెడ్‌పిటిసి సలహాదారు రమావత్ మోహన్ కృష్ణ, లక్ష్మీపతి రాథోడ్, బొద్దుపల్లి కృష్ణ, దేవాకుమార్, సబావత్ శోభన్, రమేష్, మహ్మద్ అఫ్రోజ్,విజయ్, వెంకట్, మురళి,తదితరులు పాల్గొన్నారు.

## అనురాగ్‌లో సంక్రాంతి పర్వదిన వేడుకలు

అనంతగిరి, జనవరి 13 (ప్రభాతవార్త



మండల కేంద్రంలోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలోని క్రీడా మైదానంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కోదాడ నియోజకవర్గ స్థాయి కత్రం ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను శుక్రవారం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కత్రం చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు కత్రం శ్రీకాంత్, అవిజ్ఞ రెడ్డి, కత్రం కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎంపిపి చు ండూరు వెంకటేశ్వర్లు, వెంపటి పద్మ మధుసూదన్, బుర్ర పుల్లారెడ్డి, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, కత్రం బాబూజీరెడ్డి, ఉపేందర్‌గౌడ్, మిర్యాల సత్యనారాయణరెడ్డి, మోజేషు, వెంకటప్పయ్య, కత్రం చారిటబుల్ ట్రస్టు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నడిగూడెం, జనవరి 13 (ప్రభాతవార్త



సంక్రాంతి పండుగను పురస్కరించుకుని చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన నడిగూడెంలో శుక్రవారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించాలన్నారు. ముగ్గుల పోటీలను నిర్వహించిన ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, జట్పీటీసి బాణాల కవిత నాగరాజు, వైస్ ఎంపిపి బడేటి వెంకటేశ్వర్లు యాదవ్, ఎంపిటిసి గుండు శ్రీనివాస్, ఎస్‌ఐ సుధాకర్‌రెడ్డి, , టిఆర్ఎస్ మైనార్టీ నాయకులు ఖలీల్ అహ్మద్, మేకల గంగరాజు, వీరబాబు, కాసాని వెంకటేష్, మేకల వీరేష్, కన్నెబోయిన మురళీకృష్ణ, శివకృష్ణ, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికులను అవమానిస్తే సహించేదిలేదు

**.....డాక్టర్ శ్రీనివాస్**

చింతపల్లి,13జనవరి,(ప్రభాతవార్త):



నెక్లెస్‌రోడ్డులోని నీరా కేంద్రానికి వేదామృతం అనే పేరు పెట్టినందుకు బ్రాహ్మణ సంఘం ఆ పేరు వాడకూడదని ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటి డాక్టర్ శ్రీనివాస్ చింతపల్లి ఎక్స్‌రోడ్ కుర్మేడ్ వద్ద గౌడ సంఘాలు, గీత కారిమకులతో కలిసి నల్ల బ్యాడ్జీలు ధరించి శుక్రవారం రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేశారు.అమృతం అంటే సుర అని, సుర అంటే నీరా అని,నీరా అంటే కల్లు అని అవగాహనలేని కొన్ని బ్రాహ్మణ సంఘాలు తప్పుడు మాటలతో తెలంగాణలోని గీత వృత్తి దారులను అవమానించడం గౌడ సంఘాలు సమన్వయ కమిటి తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. బహుజన సర్వాయి పాపన్నగౌడ్ బ్రాహ్మణులు లేకుండా ఎల్లమ్మ, కాటమయ్య, గ్రామదేవతల గుడిలో బహుజనలను పూజారులుగాచేసి ఏర్పాటు చేశారని అన్నారు. బార్లకు, రెస్టారెంట్లకు టాయిలెట్స్,లాడ్జ్‌లకు దేవతామూర్తుల పేర్లు పెడితే అవమానం కాదాఅని అన్నారు. నెక్లెస్‌రోడ్డులోని నీరా కేంద్రానికి వేదామృతం అనే పేరును పెట్టడాన్ని హర్షిస్తున్నామని తక్షణమే చట్టప్రకారం జంట నగరాల బ్రాహ్మణ సంఘాల నేతలను శిక్షించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇలాంటి సంఘటన పునరావృతం అయితే సహించ బోయమని ఆయన హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అనంతల వెంకటయ్య గౌడ్, కన్వీనర్ అనంతుల జంగయ్య గౌడ్, కుర్మేడు గ్రామశాఖ అధ్యక్షుడు రవిగౌడ్, స్థానిక ఎంపిటిసి శ్వేతా శ్రీశైలం గౌడ్, గండు శ్రీనుగౌడ్, పందుల యాదయ్య గౌడ్, ఉమ్మాపురం సర్పంచ్ కె.సత్తయ్యగౌడ్, గౌని రమేష్‌గౌడ్, అనంతుల రామకృష్ణగౌడ్, నవతెలంగాణ ప్రాతినిధ్యుడు జెల్లా నరసింహాగౌడ్, కాసాని నరసింహ్మ, మదార్ గౌడ్, గజ్జ పవన్‌గౌడ్,అల్వాల రాజుగౌడ్, ఇంద్రకంటి మహేష్ గౌడ్, మండలంలోని గౌడ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## రక్త దానం సామాజిక బాధ్యత

**.... డిఎస్పీ నాగేశ్వర్‌రావు**

చింతపల్లి,13జనవరి,(ప్రభాతవార్త):



వెంకటేశ్వర నగర్,(మాల్) జయగార్డెన్స్‌లో జాతీయ యువజన ఉత్సవాలలో భాగంగా అపిల్ హాస్పిటల్ సహకారంతో మెగారక్తదాన శిబిరం నాంపల్లి పోలీస్ సర్కిల్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ సంగం చారిటబుల్ ట్రస్ట్ బ్లడ్‌బ్యాంకువారు నిర్వహించారు. డిఎస్పీ నాగేశ్వర్‌రావు ఈ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూఅన్ని దానాలకన్నా రక్తదానం మిన్నఅని, ప్రతి 3నెలలకు ఒకసారి ఇవ్వవచ్చని,రక్తదానం వల్ల బిపి, షుగర్, కొలెస్ట్రాల్ వంటి రుగ్మతలు రావని ,యువత స్వఛంధంగా ముందుకువచ్చి రక్తదానం చేసి వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతోపాటు , ఒక ప్రాణాన్ని నిలిపినవారవుతారని అన్నారు. ఈ శిబిరంలో చాలామంది ముందుకు వచ్చి రక్తదానం చేశారని తెలిపారు.నాంపల్లి సిఐ విట్టల్‌రెడ్డి మాట్లాడుతూ రక్తదానం ద్వారా అత్యవసర పరిస్థితిలో రోగులకు,ప్రమాదంలో గాయపడినవారికి సకాలంలో రక్తం అందించడం ద్వారా వారిని బ్రతికించవచ్చని అన్నారు. రక్తదానం చేసేలా ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు తొలుత పోలీసులు,ప్రాతినిధ్యులు స్వఛంధంగా రక్తదానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ,మర్రిగూడ, నాంపల్లి ఎస్‌ఐలు రమేష్, సైదాబాబు,నాగరాజు, హోంగార్డుల సంఘం జిల్లా అధ్యక్షుడు జంపాల యాదగిరి, సిబ్బంది క్రాంతి, నిరంజన్,రవినాయక్, సారూతిసింగ్, తిరుమలేష్ పవార్, వైద్యసిబ్బంది డా.గిరి యాదవ్, కిరణ్మయి, పార్వతి, కృష్ణవేణి, విజయకుమార్, చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, కొండూరు పవన్‌కుమార్, స్థానిక బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాస బాస్కర్,పలిరాజు, బాదేపల్లి నిరంజన్, మేతరి యేసు, రత్నాల వేణు, గణేష్, పరమేష్, సుమన్‌నాయక్, పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

అనంతగిరి, జనవరి 13 (ప్రభాతవార్త

మండలంలోని వసంతాపురం, పాత గోల్‌తండా గ్రామపంచాయితీ ఆవరణలలో ఎస్‌బిఐ వారి సౌజన్యంతో విడ్స్ నిర్వహణలో భాగంగా ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సులను శుక్రవారం ఏర్పాటు చేశారు. ఆర్థిక అక్షరాస్యత వలన కలిగే ప్రయోజనాలను బ్యాంకులో అందిస్తున్న సేవలను గురించి వివరించారు. పొదుపు ద్వారా లబ్ది పొందడం, బ్యాంకు నుండి మంజూరయ్యే పథకాలు, జన్‌ధన్ యోజన, కేవైసీ, ఏటీఎం వినియోగం, ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన, సురక్షా భీమా యోజన, సుకన్య సమృద్ధి యోజన, రూపే కార్డు వినియోగం, ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు శ్రీనివాసరావు, నాగార్జుననాయక్, కార్యదర్శులు లక్ష్మీ, స్వాతి, చింతకుంట్ల సతీష్, చిలుముల అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బడి బయట విద్యార్థుల సర్వే పరిశీలన


నడిగూడెం, జనవరి 13 (ప్రభాతవార్త



మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో బడి బయట విద్యార్థుల సర్వేను శుక్రవారం నిర్వహించగా ఎంఈవో సలీం షరీఫ్ సర్వేను పరిశీలించి పలు సూచనలిచ్చారు. సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, బడి బయట ఒక్క విద్యార్థి లేకుండా పాఠశాలలకు వచ్చేలా చూడాలన్నారు. ఈ సర్వేలో 6-18 సంవత్సరాల విద్యార్థులు ఏడుగురిని గుర్తించారు. వారిని ఆయా గ్రామాల్లో పాఠశాలల్లో చేర్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి నందిగామ రామారావు, నాగరాజు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పండుగలో సంస్కృతితో పాటు శాస్త్రీయత దాగి ఉంది

మునగాల, జనవరి 13 (ప్రభాతవార్త



ప్రతి పండుగలో సంస్కృతితో పాటు శాస్త్రీయత దాగి ఉందని వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ వంగవేటి వెంకట గురుమూర్తి అన్నారు. మండల ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ గ్రేటర్ మునగాల ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీల విజేతలకు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, వాసవి క్లబ్ గ్రేటర్ సభ్యులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముగ్గుల పోటీలు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలు అన్నారు. ఇంటి ముందు ముగ్గు వేయడంతో ఇంట్లోకి బ్యాక్టీరియా వంటి క్రిములు చేరవన్నారు. మహిళలు ఉదయం పూట ముగ్గు వేయడం మంచి వ్యాయామమన్నారు. దీంతో పాటు మహిళల్లో సృజనాత్మకత పెరుగుతుందన్నారు. ముగ్గుల పోటీలు ఐక్యతకు ప్రతీకలు అన్నారు. వాసవి క్లబ్ మహిళల చైతన్యానికి నిలుస్తుందన్నారు. సంక్రాంతి పండుగ ప్రకృతి పండుగ అన్నారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, వంగవీటి శ్రీలక్ష్మి, లోకేష్, కాపర్తి మణికంఠ, చెక్క కిషోర్, అర్వపల్లి రామారావు, తోట రమాదేవి, అర్వపల్లి పద్మ, వజ్రపు మణిదీప్, వెంకటేశ్వర్లు, ఉపేందర్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ వారి కోసం తపిస్తున్న ఎమ్మెల్యే

కోదాడ రూరల్, జనవరి 13 ప్రభాతవార్త

నిరంతరం కోదాడ నియోజకవర్గ ప్రజల మధ్యనే ఉంటే వారితో మమేకమై వారి అభివృద్ధికి పరితపిస్తున్న ప్రజా నాయకుడు బొల్లం మల్లయ్యయాదవ్ అని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. నడిగూడెం మండలం వల్లాపురం గ్రామానికి చెందిన రచయిత, గాయకుడు నూకపంగు గోపాలకృష్ణ సారథ్యంలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మల్లన్నపై పాడిన పాటల సిడి ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌లు సిడిను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి తపిస్తున్నట్లు తెలిపారు. గోపాలకృష్ణ తనపై రాసి పాడిన పాట మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని, మంచి గాయకుడిగా ఎదిగి పుట్టి పెరిగిన గ్రామానికి, నియోజకవర్గానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలనా న్నారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణను వారు



అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కవితారెడ్డి, దేవబత్తిని సురేష్ ప్రసాద్, పల్లా నర్సిరెడ్డి, తొగరి రమేష్, నల్లపాటి శ్రీను, శెట్టి సురేష్, వెంపటి మధుసూదన్, ఉపేందర్‌గౌడ్, హరికిషన్, పడిశాల రఘు, పిడమర్తి గాంధీ, బంకా వెంకటరత్నం, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ తొలి బహిరంగ సభను విజయవంతం చేయాలి

కోదాడ రూరల్, జనవరి 13 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో ఈ నెల 18న ఖమ్మం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ తొలి బహిరంగ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌లు కార్యకర్తలు, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలంతా ఖమ్మం బహిరంగ సభను విజయవంతం చేసే విధంగా కృషి చేయాలన్నారు. గ్రామాల్లో ప్రతి కార్యకర్తను ఆహ్వానించి బహిరంగ సభ విజయవంతానికి కృషి చేయాలన్నారు. దేశ రాజకీయాలను ప్రభావితం చేసే విధంగా భారత రాష్ట్ర సమితి పనిచేస్తుందన్నారు. దేశంలో బిజెపి నిరంకుశ పాలనను ఎదుర్కోవడం సీఎం కెసిఆర్‌తోనే సాధ్యమన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా అమలు కావాలంటే బిఆర్ఎస్ దేశంలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# దళితుల ఆర్థికాభివృద్ధికై దళిత బంధు

కోదాడ రూరల్, జనవరి 13 ప్రభాతవార్త

మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో జిల్లా షెడ్యూలు కులాల అభివృద్ధి సూర్యాపేట శాఖ ఆధ్వర్యంలో దళితబంధు లబ్ధిదారుల గేదెలు, గొర్రెల సంరక్షణ, పోషణ కొరకు మెడిసిన్ కిట్ పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంపిపి చింతా కవితా రాధారెడ్డి మాట్లాడుతూ సబ్బండ వర్గాల అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, అందులో భాగంగానే సిఎం కెసిఆర్ దళితుల ఆర్థికాభివృద్ధికై దళిత బంధు పథకం ప్రవేశపెట్టి దళితుల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. దళిత బంధు పథకంలో లబ్ది పొందిన లబ్దిదారులు పథకాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. అందులో భాగంగానే లబ్దిదారులు గేదెలు, గొర్రెల సంరక్షణ, పోషణ కొరకు ఎస్సీ అభివృద్ధి శాఖ వారు అందిస్తున్న మెడికల్ కిట్లను ఉపయోగించుకుని గేదెలు, గొర్రెలను సంరక్షించుకుని అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పోరేషన్ ఈడీ శిరీష,



జిల్లా పశు వైద్యాధికారి శ్రీనివాసరావు, సర్పంచ్ అలివేలు మంగమ్మ, డాక్టర్ నాగేంద్రబాబు, బాలాజి, పంచాయితీ కార్యదర్శి ఫాతిమా, దళితబంధు లబ్దిదారులు సిద్దయ్య, జానయ్య, శ్రీను, మేరమ్మ, ఏసమ్మ, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీలు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబాలు

కోదాడ టౌన్, జనవరి 13 ప్రభాతవార్త

ముగ్గుల పోటీలు తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబాలని బిజెపి నియోజకవర్గ కన్వీనర్ కనగాల నారాయణ, బిజెపి సీనియర్ నాయకురాలు నూనె సులోచన పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని నయానగర్‌లో బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ముగ్గుల పోటీలతో మహిళల్లోని ప్రతిభా పాటవాలు వెలుగులోకి వస్తాయన్నారు. ఇంటి ముందు ముగ్గు వేయడం ద్వారా సూక్ష్మజీవులు ఇంట్లోకి రావని, ఇళ్ల ముందు ముగ్గులు వేయడం ఎంతో ఆరోగ్యమన్నారు. ముగ్గుల పోటీలతో సంస్కృతి సంప్రదాయాలు భవిష్యత్ తరాలకు తెలుస్తాయన్నారు. అనంతరం గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వనమా జ్యోతి, జగదీశ్వరి, సహస్రలు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను గెల్చుకోగా వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వంగవీటి శ్రీనివాసరావు, గట్ల మహేశ్వరి, ఏపూరి గణేష్, వంగాల పిచ్చయ్య, సయ్యద్ మతీన్, చలిగంటి ప్రమీల, దేవునూరి లక్ష్మి, శ్రీలోజు రమేష్. అంబటి సుధాకర్‌రెడ్డి, ఒరుగంటి లక్ష్మి, మెహర్ కాంతి, పుష్ప, శిరీష, జ్యోతి, అనిత, రాధిక తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మునగాల, జనవరి 13 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992-97 విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు శుక్రవారం పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి గురువులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. నాటి మధురస్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు జెట్టి రామిరెడ్డి, కృష్ణమూర్తి, గుమ్మయ్య, దయానంద్, శ్రీనివాసరావు, పూర్వ విద్యార్థులు గంధం రాము, పవన్ కుమార్, పసుపులేటి వెంకటేశ్వర్లు, అనంతుల వెంకటరమణ, వారణాసి కళ్యాణ్, వారణాసి ఉదయభాస్కర్, నారగాని ఆంజనేయులు, జంగిలి గోపి, గంజి నాగేశ్వరరావు, కోల రాంబాబు, కందిబండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగుపై అవగాహన సదస్సు

మునగాల, జనవరి 13 ప్రభాతవార్త




మండల పరిధిలోని నర్సింహులగూడెంలో శుక్రవారం సర్పంచ్ కొప్పు ప్రమీల అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ అసిస్టెంట్ లింగం రామకృష్ణ మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు. సమాజంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే దేశాభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజలు కంటి విషయంలో నిర్లక్ష్యం చేయకుండా వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని తెలిపారు. సమస్యలు ఉన్న వారికి కళ్లద్దాలు పంపిణీ చేస్తారు. తీవ్రంగా కంటి సమస్యలు ఉన్న వారికి ఆపరేషన్ల కొరకు జిల్లా ఆసుపత్రులకు పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సత్యనారాయణ, ఎంపిటిసి మదార్, కొప్పు మంగయ్య, ఆశా వర్కర్లు సుధారాణి, మాణిక్యమ్మ, అంగన్‌వాడీ టీచర్లు సృజన, కరుణ, జయమ్మ, వార్డు సభ్యులు, భవాని, మధు, గ్రామపంచాయితీ సిబ్బంది నర్సయ్య, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమాలు ధర్మరక్షణకు ప్రతీకలు

కోదాడ టౌన్, జనవరి 13 ప్రభాతవార్త



శ్రీ గోదా రంగనాథుని ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని రంగన్న గుడిలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ గోదా రంగనాధుని కళ్యాణ మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధనుర్మాసం యొక్క పుణ్య ఫలాలు ప్రజలకు సిద్ధించాలని ఆయన వేడుకున్నారు. చెడుపై మంచి సాధించిన విజయాలన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణతో భవిష్యత్ తరాలకు పురాణాల చరిత్ర తెలుస్తుందన్నారు. గోదా రంగనాధుల కళ్యాణాన్ని ఆయన తిలకించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చింతా కవితా రాధారెడ్డి, కల్లూరి పద్మజ, పుల్లారెడ్డి, వెంపటి మధు, ఆలయ ధర్మకర్త గుడు గుంట్ల రంగయ్య, ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీనివాసరావు, ఆధారపు మధు, మాదాల లక్ష్మి, గంధం పాండు, పూజారులు పవన్ కుమార చార్యులు, రాఘవాచార్యులు, కృష్ణమాచార్యులు, దామోదరాచార్యులు, గాయకులు రాధాకృష్ణ, వల్లా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచంలో శాంతిని, సౌభ్రాతృత్వాన్ని నెలకొల్పడం ఇస్కాన్ ముఖ్య ఉద్దేశ్యం

కోదాడ టౌన్, జనవరి 13 ప్రభాతవార్త

ఇస్కాన్ వారు అంతర్జాతీయంగా భగవద్గీతా ప్రచారంలో భాగంగా గత మూడు రోజులుగా పురపాలక సంఘ పరిధిలో ప్రచార రథంతో శ్రీమద్ భాగవతం ప్రచారంలో భాగంగా శుక్రవారం రథాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం వారు ఎంతో భక్తిశ్రద్ధలతో, నియమ నిష్ఠలతో శ్రీ సీతారాముల వారిని పూజిస్తూ ఎంతో ప్రత్యేకత గావించిన భగవద్గీత గురించి బోధిస్తూ ప్రచారం చేయడం, ధార్మిక పరిజ్ఞానం పెంపొందించడం, ప్రజల్లో ధార్మిక చింతనను, కృష్ణతత్వాన్ని, భగవద్గీత ప్రవచనాలను బోధిస్తూ మానవతావాదాన్ని పెంచడం చాలా చెప్పుకోదగ్గ విషయమన్నారు.



# సీపీఎం సూర్యాపేట జిల్లా కార్యదర్శి వర్గంలోకి మట్టిపల్లి సైదులు ఎన్నిక

**మోతె, జనవరి 13, (ప్రభాతవార్త):**



ఈ నెల 10న జరిగిన సీపీఎం పార్టీ జిల్లా గ్రామానికి చెందిన మట్టిపల్లి సైదులుకు సీపీఎం పార్టీ సూర్యాపేట జిల్లా నిర్ణయాత్మకమైన కమిటీ అయిన జిల్లా కార్యదర్శి వర్గంలో చోట్టు దక్కడం పట్ల మండల పరిధిలోని సీపీఎం కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సీపీఎం పార్టీ ఏర్పడిన నాటినుండి మోతె మండలానికి నిర్ణయాత్మక కమిటీ అయిన జిల్లా కార్యదర్శి వర్గంలో చోటు దొరకలేదు.. మొట్టమొదటిసారిగా మంగళవారం జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో మట్టిపల్లి సైదులుకు ఆ కమిటీలో స్థానం కల్పించారు. గత 20 సంవత్స రాలుగా క్రమశిక్షణ, అంకిత బావం పార్టీ పట్ల విధేయుత, విశ్వాసం, కలిగిన కార్య కర్తగా, నాయ కుడిగా పనిచేస్తూ మండలంలోని కాక జిల్లా వ్యాప్తంగా పేదలు, వ్యవసాయ కార్మికులు, సన్న చిన్న కారు రైతాంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై తాను నిర్వహించిన పోరాటాలను గుర్తించిన రాష్ట్ర నాయకత్వం జిల్లా పార్టీలోనే అతి ముఖ్యమైన నిర్ణయాత్మకమైన కమిటీ అయిన జిల్లా కార్యదర్శి వర్గంలోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ మోతె మండలంతో పాటు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన సీపీఎం పార్టీ జిల్లా కమిటీని పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మీలకు కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

**మోతె, జనవరి 13, (ప్రభాతవార్త):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం మోతె గ్రామానికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు, నాయకులు కోదాడలోని ఎమ్మెల్యే కార్యాలయంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో రావుల సమ్మయ్య, రావుల జగ్గయ్య, మేకల పోచయ్య, నల్ల గణేష్, అనంతుల తిరుపయ్య, కోడి మధు, వీరితో పాటు పలువురు నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్, జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, దేవుల, సర్పంచ్ కోటేష్, శ్రీనివాస్‌రెడ్డి, నవిలే రామకోటయ్య, మిక్కిలినేని సతీష్, జానీ పాషా, గుల్ల శ్రీను, పగడాల వెంకటరెడ్డి, జిల్లపెల్లి ముత్తయ్య, ఎండ్ల వెంకటేశ్వర్లు, మైనంపాటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కంటి వెలుగు కార్యక్రమాన్ని
## విజయవంతం చేయాలి

**తుంగతుర్తి, జనవరి 13, (ప్రభాతవార్త):**



ఈ నెల 18 నుండి జరిగే కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ నాగునాయక్ కోరారు. శుక్రవారం మండల పరిధిలోని తూర్పుగూడెం గ్రామంలోని గ్రామపంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ గుజ్జ పూలమ్మ అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరికి వైద్య సిబ్బంది కంటి పరీక్షలు నిర్వహించి మందులతో పాటు అవసరమైన వారికి కంటి అద్దాలను అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ సముద్రాల సూరి, వైద్య సిబ్బంది గాజుల సోమన్న, యాదగిరి, సంధ్యారాణి, స్రవంతి, భారతి, జయ మ్మ, శైలజ, పంచాయితీ సెక్రటరీ నవీన్‌కుమార్, బీమారెడ్డి, ఉప సర్పంచ్ గుండగాని మహేందర్, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తిరునగరి శ్రీనివాస్‌కు సన్మానం

**ఆలేరుటౌన్, జనవరి 13, (ప్రభాతవార్త):**



ఆలేరు పట్టణ కేంద్రంకు చెందిన విద్యావేత్త, రచయిత తిరునగరి శ్రీనివాస్‌కు ఉస్మానియా యూనివర్సిటి నుండి డాక్టరేట్ లభించిన సంద ర్భంగా శుక్రవారం ఆలేరు బీఆర్ఎస్ యూత్ పట్టణ అధ్యక్షులు పూల శ్రవణ్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్య క్రమంలో మాజీ వార్డు మెంబర్ జింకల రామకృష్ణ, ఎస్‌కె మహమూద్, జింకల భరత్, ప్రశాంత్, 6వ వార్డు యూత్ అధ్యక్షులు పల్లె మహేష్, సోషల్ మీడియా కన్వీనర్ కతకటం బాలరాజు, భారత్, టీంకు, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ బహిరంగ సభను
## విజయవంతం చేయాలి

**తుంగతుర్తి, జనవరి 13, (ప్రభాతవార్త):**



ఈ నెల 18న జరిగే ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిక ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 18న జరిగే కంటి వెలుగు కార్యక్రమంలో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. అదేవిధంగా రేపు వెంపటిలో జరిగే ఎమ్మెల్యే పర్యటన జయప్రదం చేయాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ గెలిపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సంసిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, కటకం వెంకటేశ్వర్లు, దుర్గయ్య, ముత్యాల వెంకటేశ్వర్లు, గోపగాని రమేస్‌గౌడ్, గోపగాని శ్రీనివాస్‌గౌడ్, వెంకన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్లలో పౌష్టికాహారాన్ని
## సద్వినియోగం చేసుకోవాలి

**అర్వపల్లి, జనవరి 13, (ప్రభాతవార్త):**



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అంగన్వాడి సెంటర్లలోని పౌష్టికాహారాన్ని చిన్నారులు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సిహెచ్ అనిత అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తిమ్మాపురం ఐసీడీఎస్ సెక్టార్ చిన్నారులకు అన్నప్రసన్న, అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కిషోర్ బాలికలకు సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు బొడ్డు పరమేష్వరి, రాధ, అరుణ, శివరంజని, రమణ, జ్యోతి, కవి, రేణుక, నాగమణి, మాణిక్యలింగమ్మ, బుబా దనలక్ష్మీ, విజయలక్ష్మీ, యశోద, సుజాత, సునీత, ఆయాలు యశోద, మమత తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ భారత్‌ను ఉపయోగించుకోవాలి

**నడిగూడెం, జనవరి 13 (ప్రభాతవార్త)**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ఉపయోగించుకోవాలని మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు అన్నారు. మండలంలోని చెన్నకేశవాపురం గ్రామంలో పథకంలో భాగంగా పలువురికి ఈ కెవైసి చేయించారు. శీలం వీరయ్యతో పాటు మరికొందరు ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా ఈ కెవైసి చేయించుకున్నారు. అనారోగ్యానికి గురైన వారు పరీక్షలు చేయించుకునేందుకు ఆయుష్మాన్ భారత్ కింద ప్రభుత్వం కొంత మొత్తాన్ని ఆర్థిక సహాయం అందిస్తున్నందున ఉపయోగించుకోవాలన్నారు. ఈ పథక అమలుకు బిజెపి కార్యకర్తలు, నాయకులు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని నాగరాజు అన్నారు.

# మహిళా మోర్చా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**యాదగిరిగుట్ట, జనవరి 13, (ప్రభాతవార్త):**

యాదగిరిగుట్ట మండలం సాదువెల్లి గ్రామంలో శుక్రవారం బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ సాంప్రదాయ బద్దంగా మహిళలు ఎంతో ఉత్సాహంగా ముగ్గులు వేదయం ఆనందదాయకమని పది సంవత్సరాల అమ్మాయిల నుండి 80 సంవత్సరాల వృద్ధ మహిళలు ఈ పోటీలో పాల్గొనడం మహిళలు సాంప్రదాయ పద్ధతిని ఇప్పటి తరానికి అందించాలని కేంద్రంలో నరేంద్ర మోడీ పరిపాలనలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘటన బారతీయ జనతా పార్టీ ప్రభుత్వందే అని అన్నారు. ఇంట చక్కటి కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు మహిళా మోర్చా టీమ్‌కు అభినందనలు తెలియజేశారు



# శ్రీ స్వామివారి సేవలో సంగారెడ్డి జిల్లా జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు

**యాదగిరిగుట్ట, జనవరి 13, (ప్రభాతవార్త):**

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని శుక్రవారం సంగారెడ్డి జిల్లా జర్నలిస్టు సంఘం అధ్యక్షులు ఆర్యవైశ్య సంఘం నాయకులు ప్రముఖ వ్యాపారస్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యదాద్రి క్షేత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో గొప్పగా అభివృద్ధి చేసిందని అన్నారు. ఈ క్షేత్రాన్ని సందర్శించడం తమ అదృష్టంగా వారు పేర్కొన్నారు. క్షేత్రం మరింతగా అభివృద్ధి చెందుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పునర్ నిర్మాణం చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు.



## నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన పడాల శ్రీనివాస్

తుర్కపల్లి ప్రభాతవార్త:



బీజేపీ రాష్ట్ర నాయకులు, ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీ నారాయణ గౌడ్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పెండెం నర్సింహ, ఏడుముళ్ళ ఆంజనేయులు, బొలు నర్సింహ, నాయకులు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు శేఖర్‌యాదవ్, నరేందర్‌నాయక్, శత్రునాయక్, కోట విజయ్, కనుగంటి భాస్కర్, సోమొల్ల కరుణాకర్, దేవానాయక్, శేఖర్, చిన్న, రాజుగౌడ్, తరునిశ్రీహరి, లచయ్య, వెంకటేష్, ప్రవీణ్, ఆంజనేయులు, గొనె కృష్ణ, రేణికుంటా భాస్కర్, బోర్లా రామచంద్రయ్య, గుండెబోయిన మల్లేష్, సురేష్, బోయిని కృష్ణసంతోష్, కోట బాబు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెపహాడ్‌లో గ్రామసభ

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం గ్రామసర్పంచ్ సోక్కుల మోహన్‌రెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక 2023-24, 15వ ఆర్థిక సంఘం నిధులు గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ధనావత్ మోహన్‌బాబు, ఉపసర్పంచ్ దేశపాండే లక్ష్మి, వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి మనీ ప్రసాద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ సంస్కృతికి ప్రతీక రంగవల్లులు

........ సినీ నటి, బిజెపి రాష్ట్ర నాయకురాలు కవిత

దేవరకొండ,13జనవరి,ప్రభాతవార్త:



ముంగిట్లో ఒద్దికగా ముగ్గులు వేయడం భారతీయ సంబ్కృతి, హైందవ సాంప్రదాయానికి ప్రతీకలని సినీనటి ,బిజెపి రాష్ట్ర నాయకురాలు కవిత అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ముగ్గుల పోటీలకు కవిత హాజరై విజేతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బహుమతి దాతలు కాసుల శంకరయ్య, వలసాని వెంకన్న, అర్థం రమేష్,లతో పాటు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చనమోని రాములు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కొండేటి సరిత, ఉపాధ్యక్షులు అంకురి నరసింహ, అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ, కాశమ్మ, నారోజు పద్మ, కౌన్సిలర్ పులిజాల లక్ష్మి, పట్టణ అధ్యక్షుడు గుండాల అంజయ్య, ప్రధాన కార్యదర్శి జల్దా బాస్కర్ సహదేవులు పాల్గొన్నారు.

# గ్రామాల సమగ్రాభివృద్ధి కేసిఆర్ ప్రభుత్వంతోనే సాధ్యం

దామరచర్ల జనవరి 13 ప్రభాతవార్త

పల్లెల సమగ్రాభివృద్ధి కెసిఆర్ సర్కార్‌తోనే సాధ్యమని మిర్యాలగూడ ఎమ్మెల్యే నలమోతుభాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ రీతిలో అభివృద్ధి పనులతో భారాస సరా ౨ర్ దూసుకు పోతుందని అన్నారు. ప్రత్యేకఅభివృద్ధి నిధులతో పల్లెలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తున్నాయన్నారు. సిసి రోడ్ల నిర్మాణంతో పల్లెలు కొత్త శోభను సంతరించుకున్నాయన్నారు. ఒక గ్రామానికి రూ.20 లక్షల చొప్పున 18 గ్రామాలలో రూ.3కోట్ల 60లక్షల నిధులతో సిసిరోడ్ల నిర్మాణం పనులను ప్రారంభించారు. ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు ప్రభుత ్వం కేటాయించే నిధులతో అభివృద్ధి పనులను చేపట్టి ప్రజల ఆదరాభిమానాలను చూరగొనాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల డిసిఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, రైతు సమన్వయ సమితి మండలఅధ్యక్షులు కుందూరు వీరకోటిరెడ్డి, జడ్‌పిటిసి ఆంగోతు లలితా హాతీరాం, ఎంపిపి ధీరావత్ నందని రవితేజ, సీనియర్



నాయకులు ఎండి.యూసుఫ్, పడిగపాటి కోటిరెడి ్డ, బైరం గోపి, దత్తునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.5లక్షలు ఇవ్వాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

ఖాళీ స్థలం ఉండి అర్జీ చేసుకున్న ప్రతీ లబ్ధిదారునికి ప్రభుత్వం రూ.5లక్షలు కేటాయించి విడతల వారి చెల్లింపు కాకుండా ఒకేసారి ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ ఆఫీసులో పార్టీ మండల కమిటీ సమావేశం గడ్డమీది నరసింహ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో కల్లూరి మల్లేశం మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఇల్లు లేని నీరుపేదలకు ఖాళీ స్థలం ఉంటే రూ.3లక్షలు ఇస్తామని గతంలో ప్రకటించింది. బదులుగా రూ.5లక్షలు లబ్ధిదారులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారికి ఇండ్ల స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. లబ్ధిదారుల ఎంపిక గ్రామసభల ద్వారా నిర్ణయించాలని అన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలు తప్పవని వాటికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఈ



సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, మండల కమిటీ సభ్యులు కొక్కొండ లింగయ్య, తలారి మాతయ్య, తూటి వెంకటేశం, ఆవుల కలమ్మ, గుండెబోయిన వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భక్త మార్కండేయ జయంతి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ

రాజాపేట, జనవరి 13, ప్రభాతవార్త:



రాజాపేట శ్రీ భక్త మార్కెండేయ దేవాలయంలో మార్కండేయ మహాముని జయంతి కార్యక్రమ కరపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ప్రతి సంవత్సరం మాఘమాసం తదియ రోజున జరుపుకోవాలని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మార్కండేయ మాలధారణ గురూజీ చిలుక నర్సప్ప తెలిపారు. ఈ నెల 24న తేదీ మంగళవారం రోజున ఉదయం నగర సంకీర్తన జయంతి కార్యక్రమం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రంతం సాయంత్రం స్వామి వారి పల్లకి సేవ చేయడానికి ఉత్సవ కమిటీ నిర్ణయించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో అఖిల భారత పద్మబ్రాహ్మణ పురోహిత సంఘం ఉపాధ్యక్షులు బొమ్మ లక్ష్మీ, నారాయణ, పద్మశాలీ సంఘం అద్యక్షులు ఆడెపు శ్రీశైలం, బల్ల చంద్రమౌలి తదితరులు పాల్గొన్నారు.

## చండీ హోమంలో పాల్గొన్న ఏఈఓ గట్టు శ్రవణ్‌కుమార్ గుప్తా దంపతులు

యాదగిరిగుట్ట, జనవరి 13, ప్రభాతవార్త:



యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి వారి క్షేత్రం అను బంధ ఆలయం శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వరస్వామి వారి ఆలయం లో శుక్రవారం చండీ హోమం జరి గింది. అనంతరం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి వారిని దర్శించు కున్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ,13జనవరి,ప్రభాతవార్త:




రాష్ట్రీయ ఉపాద్యాయ పండిత పరిషత్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. పండిట్ ఆఫ్ గ్రేడేషన్‌కు సంబంధిన జివోలపై ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించడానికి ప్రభుత్వానికి వివరించాలని ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు ఎమ్మెల్యేను కోరారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణలో రాష్ట్రీయ ఉపాద్యాయ పండిత పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి మధు, నాయకులు కొండయ్య, సునీల్, గోరేటి అంజనేయులు,వెంకట్ సత్య నారాయణ, మోహన్ గణేష్, విష్ణు,నారాయణ, వెంకటేష్,పాల్గొన్నారు.

## సస్యరక్షణపై రైతుల అవగాహన, శిక్షణ

కేతపల్లి,13జనవరి,ప్రభాతవార్త:



మండలంలోని భీమారం రైతు వేదికనందు ప్రస్తుత యాసంగిలో సస్యరక్షణ చర్యలు , పిఎస్‌బి వాడకం యొక్క ప్రయోజనాలపై రైతులకు అవగాహన, శిక్షణ కార్యక్రమం శుక్రవారం వ్యవసాయ శాఖ వారు నిర్వ హించారు. భూము లోలన బాస్వరం నిల్వాలు పెరిగి ప్రస్తుతం మొక్కలకు ఉపయోగపడని స్థితిలో ఉన్నాయని దీనికొరకు అందుబాలులో లేని బాస్వరం కరిగించి అందుబాటులోకి తెచ్చేందుకు పిఎస్‌బి వాడే విధానాన్ని రైతుల పోలాల్లో ప్రదర్శించి అవగాహన కలిగించారు. పిఎస్‌బి వాడకం వల్ల తేమ శాతం పెరిగి, పంట సాగు ఖర్చులు తగ్గి దిగుబడులు పొందవచ్చని తెలిపారు. .

## నేషనల్ ఫోటో వర్క్ షాపులో మండల వాసికి ప్రథమ బహుమతి

పెన్‌పహాడ్, జనవరి 13, (ప్రభాతవార్త):



హుస్సేన్ ఖాన్ 5వ నేషనల్ లెవెల్ వర్క్ షాప్ జనవరి 7,8,9వ తేదీలలో అరకు మరియు ఒడిస్సా మల్కానగరి జిల్లాలలోని పలు మారుమూల గ్రామాల్లో బొండస్ నాగరిక వారి జీవన విధానం శైలిపై మూడు రోజుల పాటు జరిగిన జాతీయస్థాయి వర్క్‌షాప్‌లో అన్ని రాష్ట్రల నుండి ప్రముఖ ఫోటో గ్రాఫర్లు పాల్గొనగా ఈ వర్క్ షాప్ ప్యాకల్టీ ఆర్గనైజర్ ప్రముఖ ఫోటోగ్రాఫర్ హుస్సేన్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించగా స్పాట్‌ఫోటో కాంపిటేషన్‌లో పాల్గొన్న మండలంలోని చెట్ల ముకుందాపురం గ్రామానికి చెందిన వాస శ్రీనివాస్‌కు జాతీయ స్థాయి ప్రథమ అవార్డు దక్కింది. కాగా ఈ అవార్డుకు ప్రముఖ ఫోటో గ్రాఫర్ హుస్సేన్ ఖాన్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. సందర్భంగా వాస శ్రీనివాస్‌కు సూర్యాపేట జిల్లా ఫోటో అసోయేషన్, గ్రామ ప్రజలు, స్నేహితులు అభినందనలు తెలిపారు.

## బీఆర్ఎస్ సభను విజయవంతం చేయాలి

### గుండగాని సోమేష్‌గౌడ్

అర్వపల్లి, జనవరి 13, (ప్రభాతవార్త):

ఈ నెల 18న ఖమ్మంలో జరిగే బీఆర్ఎస్ పార్టీ జాతీయ సభకు భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షులు గుండగాని సోమేష్‌గౌడ్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయాదవ్, జడ్పిటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్, దేవాలయ చైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్, మండల నాయకులు బొడ్డు రామలింగయ్య, పంది యుగందర్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రైతు సంఘాల నాయకులు, అనుబంధ సంఘాల ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు చెట్టుపై నుండి పడ్డ గీతకార్మికుడు

నార్కట్‌పల్లి, జనవరి 13 (ప్రభాతవార్త



తన వృత్తి పరంగా తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు గత కార్మికుడు క్రింద పడిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలం లోని చౌటబావి గ్రామానికి చెందిన బైర వెంకటయ్య వృత్తి రిత్యా గీత కార్మికుడు. శుక్రవారం రోజులుగే తాటి చెట్టు ఎక్కి ప్రమాదవశత్తు తాడు తెగి క్రింద పడగా తన కాలు రెండు చోట్ల విరిగింది. ప్రమాదాన్ని గమనించి స్థానికులు అతన్ని వెంటనే దగ్గరలోని కామినేని ఆస్పత్రికి తరలించారు. కుటుంబాన్ని పోషించే వెంకటయ్య ప్రమాదానికి గురికావడంతో ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్న ఆ కుటుంబం దిక్కుతోచని స్థితికి చెరుకుందని, వారి పోషణకు ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గౌడ సంఘం నాయకులు కోరారు.

## గీత కార్మికున్ని ఆదుకోవాలి

నార్కట్‌పల్లి, జనవరి 13 (ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు క్రింద పడి జీవనోపాధి కోల్పోయిన గీత కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖామాత్యులు శ్రీనివాస్ గౌడ్‌కు మండల నాయకులు విన్నవించుకున్నారు. శుక్రవారం నార్కట్‌పల్లి వివేరా హోటల్ వద్ద సేదతీరడానికి ఆగిన మంత్రిని మండల గౌడ సంఘం నాయకులు కలిసి శాలువాలతో ఘన స్వాగతం పలికి ఆత్మీయ సన్మానం చేశారు. అనంతరం శుక్రవారం ప్రమాదవశత్తు తాటి చెట్టు పై నుండి క్రింద పడిన బైరు వెంకటయ్యకు ఆసరా నిలవాలని కోరారు. కార్యక్రమంలో మండల గౌడ సంఘం నాయకుడు వేముల నర్సింహ్మా, పుల్లెంల అచ్చాలు గౌడ్, కొప్పు శ్రవణ్, పుల్లెంల శ్రీను, పుల్లెంల లింగయ్య, తదితరులు పాల్గొన్నారు

# భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయండి

### కళ్యాణ మండపం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

### మండపం పనులు పూర్తి చేయకపోవడం పట్ల కాంట్రాక్టర్ పై ఆగ్రహం





నార్కట్‌పల్లి, జనవరి 13 (ప్రభాతవార్త

తెలంగాణ శ్రీశైలంగా విరాజిల్లుతున్న ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 28 నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో ఉత్సవాల ఏర్పాట్లను నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య శుక్రవారం పోలీసు ఉన్నతాధికారులు, ఆలయ కార్యనిర్వహణాధికారి నవీన్ కుమార్ తో కలిసి పరిశీలించి మాట్లాడారు. రాష్ట్ర నలుమూలలనుండే కాకుండా ఇతర రాష్ట్రాలనుండి కూడా లక్షలాదిగా తరలి వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకుని వారికి ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. కళ్యాణ మండపం పనులను ఆయన పరిశీలించి మండపం పనులు ఇంకా పూర్తి కాకపోవడంతో కాంట్రాక్టర్‌పై ఆగ్ర హించారు. సంవత్సర కాలంనుండి పనులు చేపడుతున్నప్పటికీ ఇ ంకా మండపం నిర్మాణం పూర్తి కాకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. బ్రహ్మోత్సవాలలో ముఖ్యమైన కళ్యాణ ఘట్టం ఏర్పాట్లను పక్కనే నూతనంగా నిర్మితమైన కట్టడంలో ఏర్పాటు చేసే విధంగా అందరితో సమన్వయంగా వ్యవహరించి కళ్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అంతకుముందు స్వామి వారి గర్భగుడిలో ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. రామలింగేశ్వరుని తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రాలను ఆలయ ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ మరియు అర్చక బృందం ఆయనకు అందజేశారు. ఆయన వెంట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, డిసిసి నర్సింహ్మారెడ్డి, సిఐ శివరాంరెడ్డి, ఎస్సై బి.రామకృష్ణా, ఇంచార్జ్ తహశీల్దార్ మురళి కృష్ణ, స్థానిక సర్పంచ్ మల్ల బాలకృష్ణ, ఎంపిటిసి మేకల రాజిరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కొండూరు శంకర్, కమ్మంపాటి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## బలవన్మరణానికి పాల్పడిన యువతి

నార్కట్‌పల్లి, జనవరి 13 (ప్రభాతవార్త



కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా మానసికంగా కృంగిపోయిన యువతి బలవన్మరణానికి పాల్పడిన సంఘటన శుక్రవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన ఐతరాజు రామకృష్ణ భార్య కవిత (35) కుటుంబ ఆర్థిక పరిస్థితులు క్షీణించడంతో కొద్దిరోజులుగా మానసికంగా కృంగిపోయింది. భార్య భర్తలు ఇరువురు చికెన్ సెంటర్ నడుపుకుంటూ జీవనోపాధి కొనసాగిస్తున్నారు. వారికి ముగ్గురు కుమారులు ఉన్నారు. గత కొద్ది రోజులుగా తనలోతానే కుమిలి పోయి జీవితంపై వరక్తి వస్తున్నట్లు తన తండ్రి రెడ్డిరాజుల చంద్రయ్యకు కూడా తన బాధ చెప్పుకుని బాధపడేది. ఇలా ఉండగా శుక్రవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యానుకు ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. బయటి నుండి ఇంటికి వచ్చిన ఫ్యానుకు భార్య వ్రేలాడుతుండడం చూసిన రామకృష్ణ కేకలు వేయగా ఇరుగు పొరుగు వారు చేరుకుని ఆమెను క్రిందకు దించగా అప్పటికే మరణించి ఉంది. సమాచారం అందుకున్న పోలీసు అధికారులు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## సబ్సిడీ బియ్యాన్ని కొనసాగించాలని వినతి పత్రం

నార్కట్‌పల్లి, జనవరి 13 (ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న రేషన్ బియ్యంలో కేజీ బియ్యంను కుదిస్తూ తీసుకున్న నిర్ణయం వెనక్కి తీసుకోవాలని, అదే విధంగా ఆహార భద్రతా కార్డులు లేని వారికి కొత్త కార్డుల కొరకు దరఖాస్తు చేసుకోవడం మరియు వాటిని మంజూరు చేయడం అనే ప్రక్రియను నిరంతరం కొనసాగించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకు పెద్దులు డిమాండ్ చేస్తూ శుక్రవారం స్థానిక తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కేంద్ర ప్రభుత్వం తపుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆహార భద్రత కార్డులు లేని వారు కూలీ పనులు చేసుకునే వారికి సబ్సిడీ బియ్యం దొరకక తమ పేదరికం కారణంగా వారికి తిండి దొరికే పరిస్థితి కూడా లేని వారికి వెంటనే ఆహార భద్ర కార్డులు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల కార్యదర్శి దండు నాగరాజు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయ్యన్న, కెవిపిఎస్ కార్యదర్శి దండు రవి, మండల కమిటి సభ్యులు దండు శ్రీను, నన్నే సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి, జనవరి 13 (ప్రభాతవార్త



ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆత్మహత్య చేసుకున్న మాజి ఎంపిటిసి ఐతరాజు యాదయ్య కోడలు ఐతరాజు కవిత శుక్రవారం ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సమాచారం అందుకున్న స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వారి నివాసానికి చేరుకుని కవిత మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆమె మృత దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారికి అన్ని వేళలా అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య తదితరులు ఉన్నారు.

## రాంగ్ రూట్లో ప్రయాణం చేయవద్దు

మోతె, జనవరి 13, (ప్రభాతవార్త):



ద్విచక్ర వాహనదారులు రాంగ్ రూట్‌లో ప్రయాణించడం వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానిక ఎస్ఐ నాగభూషణం రావు అన్నారు. శుక్రవారం ఎస్పీ ఆదేశాల మేరకు మోతె మండలంలో ఖమ్మం సూర్యాపేట జాతీయ రహదారి 365 బిబిపై రాంగ్ రూట్ ప్రదేశాలను జెసిబీతో మూయించారు. జాతీయ రహదారిపై అడ్డదారిలో ప్రయాణం చేసి ప్రాణాలు కోల్పోవద్దన్నారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని వాహనాదారులకు సూచించారు. వారి వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# యాదవులు సంఘటితంగా పోరాడాలి

## -యాదవ సంఘం క్యాలెండర్‌ను అవిష్కరించిన ఎంపి బడుగుల, బాలరాజ్‌యాదవ్

*మిర్యాలగూడ క్రైం, జనవరి 13 (ప్రభాతవార్త*

యాదవులు రాజకీయంగా విద్య, ఉద్యోగారంగాల్లో రాజ్యాంగం కల్పించిన హక్కులను వినియోగించుకొని సమస్యల సాధన కొరకు సంఘటితంగా పోరాడాలని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం స్థానిక యాదవ సంఘం భవనంలో అకిలభారత యాదవ సంఘం కాలమాని 2023 రూపకర్త జంగా లక్ష్మణ్‌యాదవ్ రూపొందించిన కాలమానిని రాష్ట్ర గొర్రెలు, మేకలపెంపకందారుల అభివృద్ది సంస్థ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజుయాదవ్, యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర కో-ఆర్డినేటర్ డాక్టర్ బట్టు రమాదేవివెంకట్‌యాదవ్‌తో కలిసి అవిష్కరించారు. అనంతరం యాదవ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు సర్నాల వెంకన్నయాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన సంవత్సరంలో నూతన లక్ష్యాలను నిరేశించుకొని వాటిని సాధించేందుకు ప్రత్యేక కార్యచరణతో పనిచేయాలన్నారు. యాదవ జాతి అభివృద్ది కొరకు పాటుపడుతామని, సంఘం భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసుకోవాలన్నారు. అనంతరం వారిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్షులు కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షులు గుడిపాటి కోటయ్య, దారం నాగరాజు, జిల్లా సాంస్కృతిక కార్యదర్శి దారం మల్లేష్, గుడిపాటి వెంకటేశ్వర్లు, బట్టు వెంకన్నయాదవ్, సీనియర్ నాయకులు డిబిఆర్‌యాదవ్, గౌని రాజారమేష్‌యాదవ్, బొలం రవి, రాం అంజయ్య, బసర ్యంచులు బోగబోయిన రాజుయాదవ్, దొండ రామరాజుయాదవ్, చెవుల రామయ్యయాదవ్‌తో పాటు గాలం వెంకన్న, కడారి వెంకట్, ఎర్రయ్యయాదవ్, జక్కల యల్లయ్య, నంద కిశోర్, కంచగంట్ల లింగయ్య, జిడయ్య, గంగుల బిక్షం, చందుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్పస్వాములకు అన్నప్రసాదాల పంపిణీ

*మిర్యాలగూడ రూరల్, జనవరి 13 (ప్రభాతవార్త*



ప్రముఖ సామాజికవేత్త, మిర్యాలగూడ మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడి (బిఎల్‌ఆర్) అధ్వర్యంలో శబరిమలకు వెళ్లే అయ్యప్పస్వాములకు పట్టణంలోని కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి 500మంది స్వాములకు పులిహోర, దద్దోజనం ప్యాకెట్లను అశ్రమ గురుస్వాములతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శభరిమలకు వెళ్లే భక్తులు స్వామి సన్నిదానానికి చేరే వరకు అహారానికి ఎలాంటి ఇబ్బందులు పడోద్దనే ఉదే మార్గమధ్యంలోని పలు పుణ్యక్షేత్రాల వద్ద బిఎల్‌ఆర్ బ్రదర్స్ సహకారంలో అన్నదానాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు గోదాల జానకిరాంరెడ్డి, దప్పు శ్రీనివాస్, అనంత సాయి, యాదిరెడ్డి, కుపాల శ్రీనివాస్‌రావు, రంగారావు, రాజా సైదులు, దేవేందర్‌రెడ్డి, రవికాంత్‌రెడ్డి, కిరణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 'దివీస్' ఉపకార వేతనాలను సద్వినియోగం చేసుకోవాలి

*చౌటుప్పల్, జనవరి 13 (ప్రభాతవార్త*

విద్యార్థినీ విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యంతో గురువుల సూచన మేరకు నడుచుకుంటూ దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత విద్యను అభ్యసించాలని దివీస్ ల్యాబోరేటరీస్ ఇహెచ ఎస్ డిపార్ట్‌మెంట్ జనరల్ మేనేజర్ బాల కిషోర్ అన్నారు. చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న పేద ప్రతిభావంతమైన విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతి ఏటా ఇస్తున్న మాదిరిగా మెరిట్ స్కాలర్‌షిప్‌ల కింద సమకూర్చిన రూ.6.44 లక్షల దివీస్ ఉపకార వేతనాలను శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రతిభావంతమైన విద్యార్థినీ, విద్యార్థులకు పంతంగి సర్పంచ బాతరాజు సత్యం, డి.నాగారం సర్పంచ కళ్లెం శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ దివీస్ యాజమాన్యం గ్రామాల అభివృద్ధితో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక నదుపాయాలతో పాటు ప్రతిభావంతమైన విద్యార్థులను ప్రోత్సహించేలా ఉపకార వేతనాలను అందించడం అభినందనీయమన్నారు. దివీస్ యాజమాన్యం అందిస్తున్న ఉపకార వేతనాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. ఈ కార్యక్రమంలో దివీస్ పి అండ్ ఎ డిపార్ట్‌మెంట్ సీనియర్ మేనేజర్ వీరయ్య, ఇహెచ్ఎస్ ఎజిఎం సాంబశివరావు, కె.శివప్రసాద్, లైజన్ ఆఫీసర్ బికెకె.చౌదరి, సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంటకరాజు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులున్నారు.



# వైకుంఠదామం ప్రారంభం



*చింతపల్లి(మిర్యాలగూడ రూరల్), జనవరి 13 (ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలం చింతపల్లి గ్రామపంచాయతీలో రూ.12లక్షల 60వేలతో నిర్మించిన వైకుంఠదామాన్ని శుక్రవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామాల్లో పేదల మరణానంతరం దహనసంస్కరాలు నిర్వహించేందుకు సరైన సౌకర్యాలు లేకపోవడంతో అనాధ శవాలుగా దహనాలు చేయడాన్ని గమనించి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వైకుంఠదామాలను ప్రతి గ్రామంలో ఏరాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ తిప్పన విజయసింహరెడ్డి, జిల్లా రైతు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, సర్పంచ్ భాణావత్ లలితాస్రునాయక్, ఎంపిటిసి ధీరావత్ లక్ష్మీతులసీరాంనాయక్, ఉపసర్పంచ్ చంద్రకళ, గ్రామ అధ్యక్షుడు పల్లపు వెంకట్రాములు, నాయకులు రాంరెడ్డి, మాజీ సర్పంచులు ఎర్ర బిక్షం, రమణ, దండా శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి క్రీడోత్సవ బహుమతుల అందజేత

*చౌటుప్పల్, జనవరి 13 (ప్రభాతవార్త*

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఐద్వా పట్టణ కమిటీ ఆద్వర్యంలో విద్యానగర్ కాలనీలోని మహిళలకు ముగ్గుల పోటీలు, మ్యాజిక్ చైర్ ఆటలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్లు తాడూరి శిరీష పరమేష్, దండ హిమబిందు అరుణ్‌కుమార్‌లు హాజరై ముగ్గుల పోటీలను పర్యవేక్షించారు. ఉత్తమ ప్రతిభ కనపర్చిన చక్కటి ముగ్గులు వేసిన మహిళలకు బహుమతులను అందజేసి అభినందించారు. మొదటి బహుమతిగా పోలోజు శ్రీలత, రెండో మహుమతిగా ప్రవళిక, మూడో బహుమతి గుంటోజు లావణ్యలు గెలుపొందారు. అదే విధంగా మ్యాజికల్ చైర్ ఆటలో పోలోజు శ్రీలత, ధనలక్ష్మీ, భవానీలు వరుస బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు అవ్వారు రామేశ్వరీ, బత్తుల జయమ్మ, దొడ్డ అండాలు తదితరులున్నారు.



# పాత పద్దతిలోనే పోలీస్ నియామకాలు



## చేపట్టాలి: బిఎల్ఆర్

*మిర్యాలగూడ అర్బన్, జనవరి 13 (ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు చైర్మన్ ద్వారా రన్నింగ్, లాగ్‌జంప్, షాట్‌పుట్ అర్హతలు ఏ రాష్ట్రంలోని విధంగా నియామకాలు చేపట్టడం శోచనీయమని మిర్యాలగూడ మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. అనంతరం మిర్యాలగూడ ఆర్డీఓ చెన్నయ్యకు పోలీస్ నియామకాలు పాత పద్దతిలోనే చేపట్టాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ నిబంధన ద్వారా ఉద్యోగ అవకాశాలు కోల్పోవడంతో రాష్ట్రంలో 20మంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. గతంలో మాదిరిగానే ఈవెంట్స్‌కు అవకాశం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, జిల్లా ఎంపిటిసిలఫోరం కార్యదర్శి బెజ్జం సాయి, నాగునాయక్, కౌన్సిలర్ జానిపాషా, సైదులు, నాగయ్య, ఎండి గౌస్, సికిందర్, ఇమ్రాన్, శరత్, కోటేష్ తదితరులు పాల్గొన్నారు

# నకిలీ పాల తయారీ చేస్తు పట్టుబడిన వ్యక్తులకు 14 రోజులు పాటు రిమాండ్

*బీబీనగర్, జనవరి 13 (ప్రభాతవార్త*

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలో కల్తీ పాలు తయారు చేసి హైదరాబాద్, ఇతర సమీప ప్రాంతాల్లోని హోటల్స్, రెస్టారెంట్స్, ఆస్పత్రులు, స్వీట్ షాపులకు విక్రయించి అరెస్టు అయిన బింగి శ్రీనివాస్, బండారు శేఖర్‌రెడ్డి, కడెం కుమార్‌లను కోర్టుకు హాజరు పర్చగా, ముగ్గురు నిందితులకు 14 రోజులు పాటు రిమాండ్ విధించి జైలుకు పంపినట్లు ఎస్ఐ సైదులు తెలిపారు.

# కొండమడుగు అంగన్‌వాడి కేంద్రాల్లో సంక్రాంతి వేడుకలు

*బీబీనగర్, జనవరి 13 (ప్రభాతవార్త*

బీబీనగర్ మండలం కొండమడుగులో అంగన్‌వాడి కేంద్రంలో శుక్రవారం పోషణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్రాంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రంగ వల్లులు వేసి విద్యార్థులు పతంగులను ఎగురవేశారు. అంతకు ముందు గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు ఎ.శోభారాణి, రహీమున్నీసాబేగం, అనూష, ఆయాలు పద్మ, అమల తల్లులు తదితరులున్నారు.

# కంటి వెలుగులో అశాలకు అదనపు వేతనం ఇవ్వాలి

హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 12:

ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమంలో అశాలతో ఉచిత ఏవ కాకుండా అదనపు వేతనం ఇవ్వాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యాక్షులు అవుతా సైదులు ప్రభుత్వాన్ని డమాండ్ చేవారు. శుక్రవారం హాలియా పీహెచ్‌సీ అధికారి డాక్టర్ బిర్లా బోస్‌కు అశా వర్కర్లతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అశాలకు రాష్ట్రంలో ఫిక్డ్ వేతనం లేదని పనిని బట్టి పారితోషకాలు మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తున్నదని పారితోషకాల లిస్ట్‌లో కంటి వెలుగు కార్యక్రమం లేనందున కంటి వెలుగు కార్యక్రమానికి అదనపు వేతనం చెల్లించాల్సిన బాధ్యత ప్రభ్వుంపై ఉందన్నారు. ఒకటి, రెండు రోజులు కాదు సుమారు 100 రోజుల పాటు ఉచితంగా సేవ చేయించుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. కంటి వెలుగుకి



అదనపు వేతనం నిర్ణయించి తక్షణమే అమలుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అశా వర్కర్స్ అంజమ్మ, పార్వతి, ధనమ్మ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు యువతలో ఐక్యతను పెంపొందిస్తాయి

చిట్యాల రూరల్, జనవరి 13 ప్రభాతవార్త

యువతలో ఐక్యతను పెంపొందించడానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట నగేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్‌లు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెలిమినేడు గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ సంఘాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న క్రీడా పోటీలకు వారు ముఖ్య అతిధులుగా హాజరై క్రీడా జెండాను ఆవిష్కరించారు. అనంతరం వాలీబాల్ క్రీడలను ప్రారంభించి కొద్దిసేపు ఆడి చూపరులను ఉత్సాహపరిచారు. అదే విధంగా ఎంపిటిసి దేశబోయిన స్వరూప నర్సింహ, మాజీ ఎంపిటిసి దేశబోయిన సరస్వతిలు ముగ్గులు వేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించి తగిన ప్రోత్సాహం అందించాల్సిన భాద్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. మట్టిలో మాణిక్యాలను పాఠశాల స్థాయిలోనే గుర్తించి తగిన శిక్షణలు ఇవ్వకపోవడం వల్లనే ఒలంపిక్ వంటి క్రీడల్లో బంగారు పతకాల పట్టికలో చివరి వరుసలో భారతదేశం నిలబడడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనవాయితీగా ప్రతి సంవత్సరం క్రీడలు నిర్వహించే యువజన, విద్యార్థి సంఘాల నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా




సంఘాల నాయకులు ఆరూరి శ్రీను, నెల్లికంటి నర్సింహ, మామిడి రాములు, గడ్డం సత్తిరెడ్డి, ఆరూరి శంభయ్య, దేశబోయిన లింగస్వామి, దేశబోయిన నర్సింహ, ఆరూరి నర్సింహ, పంది నరేష్, గోలి సాయి, విఘ్నేష్, ఆరూరి పవన్, దండు పవన్, అంతటి ప్రకాష్, గుర్రం అరుణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# క్వింటా పత్తికి రూ. 10 వేలు మద్దతు ధర కల్పించాలి

చిట్యాల రూరల్, జనవరి 13 ప్రభాతవార్త

క్వింటా పత్తికి రూ. 10 వేలు మద్దతు ధర కల్పించి, పత్తి సాగు చేసిన రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పిట్టంపల్లి గ్రామంలో గురువారం రాత్రి మెట్టు మల్లేష్ అధ్యక్షతన నిర్వహించిన సిపిఎం గ్రామశాఖ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. రైతులు ఆరుగాలం కష్టించి పండించే పంటకు తగిన గిట్టుబాటు ధరలు లేకపోవడంతో అప్పుల ఊబిలో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం విదేశీ దిగుమతులకు అవకాశాలు ఎక్కువగా కల్పించడంతో పత్తికి గిరాకీ తగ్గిందని మద్దతు ధర లేని కారణంగా రైతులు ఇళ్లలోనే పత్తి నిల్వలు చేస్తున్నారని తెలిపారు. పత్తికి మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని లేని పక్షంలో రైతులను సమీకరించి ఆందోళనలు చేయాల్సి



వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు మెట్టు నర్సింహ, పరమేష్, ఊడుగు సత్తయ్య, బాతరాజు మురళి, బాలు, రవి, బలరాం, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టైనా సరే... పండుగకు పోయి రావాలే

చిట్యాల రూరల్, జనవరి 13 ప్రభాతవార్త



సంక్రాంతి పండుగ సెలవుల నేపథ్యంలో హైద్రాబాద్ నుండి తమ స్వస్థలాలకు వెళ్తున్న వాహనాలతో జాతీయ రహదారి శుక్రవారం రద్దీగా మారింది. వరుస సెలవులతో సొంత వాహనాలలో వెళ్లేవారు ఎక్కువగా ఉండడంతో జాతీయ రహదారిపై పాదచారులు రోడ్డు దాటడం ఇబ్బందిగా మారింది. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పోలీసులు, జీఎంఆర్ సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు. విజయవాడ నుండి హైద్రాబాద్ వెళ్లే మార్గం బోసిపోయి కనిపించింది. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు వద్ద ప్రభాతవార్త ప్రతినిధి క్లిక్ మనిపించిన చిత్రం.

## రైతుల రుణమాఫీ ఇంకెప్పుడు?

చిట్యాల రూరల్, జనవరి 13 ప్రభాతవార్త



అధికారంలోకి వస్తే రైతులకు రుణమాఫీ చేస్తానని ప్రకటించిన సీఎం కెసిఆర్ ఏళ్లు గడుస్తున్నా ఇంకెప్పుడు రుణమాఫీ చేస్తారని మధుయాష్కీ యువసేన రాష్ట్ర కన్వీనర్, కాంగ్రెస్ నాయకులు బత్తుల మల్లేష్‌గౌడ్ ప్రశ్నించారు. రైతులకు ఇచ్చే రాయితీలు, పంట నష్టం అన్నీ రద్దు చేసి రైతుబంధు పేరుతో మోసం చేస్తున్నారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం వెంటనే పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# 16న అవిశ్వాస తీర్మాణం

త్రిపురారం, జనవరి 13 ప్రభాతవార్త

మండలంలోని బెజ్జికల్ ఉపసర్పంచ్ గజ్జెల కోటిరెడ్డిపై వార్డు సభ్యులు మిర్యాలగూడ అర్డీఓకు ఇచ్చిన ఫిర్యాదుపై ఈనెల 16న ఉదయం 11గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయంలో అవిశ్వాస సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఎంపిడిఓ అలివేలుమంగమ్మ తెలిపారు. గ్రామపంచాయతీకి కేటాయించిన నిధుల వినియోగంలో ఇంచార్జి సర్పంచ్ కూడా అయిన కోటిరెడ్డి అలసత్వం వహించడంతో పాటు అభివృద్ధి పనుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వార్డు సభ్యులు పేరపంగ రాజు, బాలిత రేణుక, నాగమ్మ, కోదాటి వెంకటరమణలు చేసిన ఫిర్యాదుపై మిర్యాలగూడ అర్డీఓ చెన్నయ్య అధ్వర్యంలో అవిశ్వాస తీర్మాణం నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ట్రైకార్ చైర్మన్‌కు పలువురు ప్రముఖుల పరామర్శ

త్రిపురారం, జనవరి 13 ప్రభాతవార్త



మండలంలోని సత్యంపాడ్‌తండాలో ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, తహశీల్దార్ పాండునాయక్ తల్లి ఇస్లావత్ శివి ఇటీవల మృతి చెందింది. శుక్రవారం అమె చిత్రపటానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర ట్రైకార్ జనరల్ మేనేజర్ శంకర్‌రావు, నల్లగొండ డిటిడిఓ రాజ్‌కుమార్, జడ్‌పిటిసి ధనావత్ భారతి, ఎబిఎస్ఎస్ సాగర్ నియోజకవర్గ అధ్యక్షులు కేతావత్ బిక్షానాయక్, భాస్కర్‌నాయక్, సురేష్‌నాయక్‌లు పరామర్శించారు.

## సంఘటితంగా పోరాడుదాం: బుచ్చిరెడ్డి

త్రిపురారం, జనవరి 13 ప్రభాతవార్త



సిఎల్‌పి మాజీ నేత కుందూరు జానారెడ్డి నాయకత్వంలో 2023లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు అందరం సంఘటితంగా పోరాడుదామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాల బుచ్చిరెడ్డి అన్నారు. పార్టీ గ్రామకమిటీల ఏర్పాటుల్లో భాగంగా శుక్రవారం మండలంలోని నీలాయిగూడెంలో పార్టీ గ్రామకమిటీతో పాటు అనుబంధ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ సలహాదారులుగా ఉమ్మడి శకుంతలమ్మ, అధ్యక్షులుగా రాసికపు హన్మయ్య, యూత్ అధ్యక్షులు వాసులతో పాటు అనుబంధ కార్యవర్గాలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్‌నాయక్, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, పివి రవి, బాలసైదిరెడ్డి, గుడిపాటి సైదులు, శ్రీనివాస్‌రెడ్డి, చాగంటి సత్యం, సందీప్, రవి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కెసిఆర్ సభను విజయవంతం చేయాలి



శాలిగౌరారం, జనవరి 13 ప్రభాతవార్త

ఈ నెల 18న ఖమ్మంలో జరగనున్న బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభను జన సమీకరణతో విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సభకు సిఎం కెసిఆర్‌తో పాటు పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. కార్యకర్తలు, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు తప్పనిసరిగా సభకు హాజరు కావాలని కోరారు. మామిడి సర్వయ్య, కట్ట వెంకట్‌రెడ్డి, జెర్రిపోతుల చంద్రమౌళి, గుజిలాల శేఖర్‌బాబు, నతానియేల్, రమేష్, చిర్రబోయిన శ్రీనివాస్, చింతా

## కంటి వెలుగు పట్ల శ్రద్ధ చూపాలి



మేళ్ళచెరువు జనవరి 13 (ప్రభాతవార్త

స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో శుక్రవారం జరిగిన మండలస్థాయి కంటి వెలుగు శిక్షణ సదస్సులో మండల వైద్యాధికారి డాక్టర్ గుగులోతు వేణుగోపాల్‌నాయక్ మాట్లాడుతూ వైద్యసిబ్బంది, ఆశాకార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు కంటి వెలుగుపథకం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, బాధ్యతాయుతంగా పని చేయాలని, ప్రజలందరికీ సక్రమంగా సేవలందించాలని కోరారు. కంటి వెలుగు పథకం కార్యక్రమాల గురించి, ఉపయోగాల గురించి సుదీర్ఘంగావివరించారు. ఈ సదస్సులో అన్ని గ్రామాల వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు పాత నేరేడుచర్లలో రక్తదాన శిబిరం

నేరేడుచర్లటౌన్ జనవరి 13 (ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీపరిధిలోని పాత నేరేడుచర్లలో స్వామి వివేకానంద జయంతి, సంక్రాంతి పండుగల సందర్భంగా పాత నేరేడుచర్ల గ్రామస్థులు జనచైతన్య ట్రస్ట్ హుజూర్‌నగర్ ఆధ్వర్యంలో ఈనెల 14న రక్తదాన శిబిరంను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు దేవిరెడ్డి నాగిరెడ్డి శుక్రవారం తెలిపారు. ప్రమాదాలు, ఆపరేషన్లు, తలసేమియా లాంటి అత్యవసర బాధితులకు రక్తం అందించడానికి 18 నుండి 55 సంవత్సరాల వయసులో ఉండి 50 కిలోలకంటే ఎక్కువ బరువుగల యువతీ యువకులు, ప్రజలు స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఒకరి రక్తంతో ముగ్గురిని ప్రాణాలతో బతికించే అవకాశం ఉన్నందున ఈ శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## కంటి వెలుగుపై సన్నాహక సమావేశం



తిరుమలగిరి జనవరి 13 (ప్రభాతవార్త

ఈనెల 18 నుండి నిర్వహించే రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమ నిర్మాణంపై ముందస్తు సన్నాహక సమావేశం శుక్రవారం నిర్వహించారు. మున్సిపాలిటీపరిధిలోని 1వ వార్డు నెలబండతండలో, తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో విడి విడిగా సమావేశాలు నిర్వహించారు. తొండ గ్రామంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎంపిపి నెమరుగొముల స్నేహలత హాజరై మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమానికి అందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని గ్రామాలలోని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లెల వందన, మున్సిపాల్టీ కమిషనర్ దండు శ్రీను, సిహెచ్‌వో బిచ్చునాయక్, ఎంఎల్‌హెచ్‌పిలు డాక్టర్ ఉదయ ప్రణవి, సమతారాణి, సూపర్‌వైజర్ రామచంద్రు, స్వరూపకుమారి, లలిత, సంధ్యారాణి, శ్రీలత, మా దవి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఒకరి రక్తంతో ముగ్గురిని ప్రాణాలతో బతికించే అవకాశం ఉన్నందున ఈ శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు.


## పాత నేరేడుచర్లలో రక్తదాన శిబిరం

నేరేడుచర్లటౌన్ జనవరి 13 (ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీపరిధిలోని పాత నేరేడుచర్లలో స్వామి వివేకానంద జయంతి, సంక్రాంతి పండుగల సందర్భంగా పాత నేరేడుచర్ల గ్రామస్థులు జనచైతన్య ట్రస్ట్ హుజూర్‌నగర్ ఆధ్వర్యంలో ఈనెల 14న రక్తదాన శిబిరంను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు దేవిరెడ్డి నాగిరెడ్డి శుక్రవారం తెలిపారు. ప్రమాదాలు, ఆపరేషన్లు, తలసేమియా లాంటి అత్యవసర బాధితులకు రక్తం అందించడానికి 18 నుండి 55 సంవత్సరాల వయసులో ఉండి 50 కిలోలకంటే ఎక్కువ బరువుగల యువతీ యువకులు, ప్రజలు స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఒకరి రక్తంతో ముగ్గురిని ప్రాణాలతో బతికించే అవకాశం ఉన్నందున ఈ శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు.


## పండుగ సందర్భంగా ఇండ్ల వద్ద జాగ్రత్తగా ఉండాలి

తిరుమలగిరి జనవరి 13 (ప్రభాతవార్త



పండుగలకు గానీ, విహారయాత్రకు గానీ, ఊరికి వెళ్లవలసి వస్తే విలువైన బంగారు, వెండి ఆభరణాలు, డబ్బులుబ్యాంక్ లాకర్‌లో బద్రపరుచుకోవాలి, లేదంటే మీ వెంట తీసుకెళ్లాలని తిరుమలగిరి ఎస్ఐ శివకుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పండుగల సమయంలో ఊరికి వెళ్లే ముందు ఇంటిలో ఎవరూలేనివిషయం దొంగలు సులువుగా పసికడతారు కాబట్టి ఊరికెళ్లే ముందు మెయిన్‌గేట్‌కు తాళం వేయకండి. ఇంటి ముందు డోర్‌కు తాళం వేసినపుడు దొంగలు పసిగట్టకుండా ఉండటానికి డోర్ కర్టెన్లు ఉపయోగించాలన్నారు. ఇంటికి తాళం వేసి ఊరికి గానీ, విహారయాత్రకు గానీ వెళ్లినపుడు ఇంటి ముందురూంలో కనీసం ఒక లైట్ వేసుకోవాలని చెప్పారు. మీ ద్విచక్రవాహనాలు ఇంటి ఆవరణలో పార్క్ చేసినపుడు ఇనుప చైన్‌తో లాక్ చేయాలని సూచించారు. పేపర్‌బోయ్, పాలవాడు మీరు ఊరికి వెళ్లే సమయంలో ఇంటికి రావద్దని చెప్పాలని సూచించారు. దొంగతనాలపట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## గ్రామాల సమగ్రాభివృద్ధి కేసిఆర్ ప్రభుత్వంతోనే సాధ్యం

దామరచర్ల జనవరి 13 (ప్రభాతవార్త



పల్లెల సమగ్రాభివృద్ధి కెసిఆర్ సర్కార్‌తోనే సాధ్యమని మిర్యాలగూడ ఎమ్మెల్యే నలమోతుభాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ రీతిలో అభివృద్ధి పనులతో భారాస సర్కార్ దూసుకు పోతుందని అన్నారు. ప్రత్యేకఅభివృద్ధి నిధులతో పల్లెలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తున్నాయన్నారు. సిసి రోడ్ల నిర్మాణంతో పల్లెలు కొత్త శోభను సంతరించుకున్నాయన్నారు. ఒక గ్రామానికి రూ.20 లక్షల చొప్పున 18 గ్రామాలలో రూ.3కోట్ల 60లక్షల నిధులతో సిసిరోడ్ల నిర్మాణం పనులను ప్రారంభించారు. ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు ప్రభుత్వం కేటాయించే నిధులతో అభివృద్ధి పనులను చేపట్టి ప్రజల ఆదరాభిమానాలను చూరగొనాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల డిసిఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, రైతు సమన్వయ సమితి మండలఅధ్యక్షులు కుందూరు వీరకోటిరెడ్డి, జడ్‌పిటిసి ఆంగోతు లలితా హాతీరాం, ఎంపిపి ధీరావత్ నందని రవితేజ, సీనియర్ నాయకులు ఎండి.యూసుఫ్, పడిగపాటి కోటిరెడ్డి, బైరం గోపి, దత్తునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 18 నుండి నిర్వహించే రెండవ విడత కంటి వెలుగుకార్యక్రమం

తిరుమలగిరి జనవరి 13 (ప్రభాతవార్త

ఈనెల 18 నుండి నిర్వహించే రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమ నిర్మాణంపై ముందస్తు సన్నాహక సమావేశం శుక్రవారం నిర్వహించారు. మున్సిపాలిటీపరిధిలోని 1వ వార్డు నెలబండతండలో, తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో విడి విడిగా సమావేశాలు నిర్వహించారు. తొండ గ్రామంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి నెమరుగొముల స్నేహలత హాజరై మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమానికి అందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని గ్రామాలలోని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లెల వందన, మున్సిపాల్టీ కమిషనర్ దండు శ్రీను, సిహెచ్‌వో బిచ్చునాయక్, ఎంఎల్‌హెచ్‌పిలు డాక్టర్ ఉదయ ప్రణవి, సమతారాణి, సూపర్‌వైజర్ రామచంద్రు, స్వరూపకుమారి, లలిత, సంధ్యారాణి, శ్రీలత, మా దవి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధే ధ్యేయం

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 13 (ప్రభాతవార్త



వార్డులో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పని చేస్తున్నట్లు కౌన్సిలర్ కోతి సంపత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీపరిధిలోని 3వ వార్డులో చైతన్యకాలనీ, ఎన్‌జీవోస్ కాలనీలలో రూ.4 లక్షలతో డ్రైనేజీ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కోతి సంపత్‌రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యులు నలమాదసహాయ సహకారాలతో 3వ వార్డును అభివృద్ధిపథంలో ఉంచడం జరుగుతుందన్నారు. త్వరలోవార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు పార్లమెంట్ సభ్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 23వ వార్డుకౌన్సిలర్‌జక్కులవీరయ్య, మీరావలి, శ్రీనివాసరాజు, సత్యనారాయణరెడ్డి, గంజి శివ, నాగేశ్వరరావు, మల్లికార్జున్, బెల్లంకొండ నాగేశ్వరరావు, సాయి, సైదా, గడ్డం అంజి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మండల సర్వ సభ్య సమావేశంలో ప్రగతి నివేదిక

భూదాన్‌పోచంపల్లి, (ప్రభాతవార్త :




అన్ని శాఖల పనితీరు, అధికారులు సమన్వయంతో పని చేసినప్పుడే మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాలు, అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతాయని ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఎండివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎండిఓ పరిధిలోని 17 శాఖల అధికారులతో ప్రగతి నివేదికలను, తెప్పించుకుని వాటి ద్వారా అందుతున్న ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. రైతుబంధు వంటి స్కీంల ద్వారా లబ్ధిదారులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి భవిష్యత్తులో మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ముఖ్యంగా ఆయిల్ ఫెడ్‌ఫామ్ వల్ల దీర్ఘకాలిక ప్రయోజనాలను ప్రజలకు వివరించి సాగుకు ప్రోత్సహించాలని రైతులను కోరారు. ఈ సందర్భంగా వాయు కాలుష్యంతో ఇబ్బంది పడుతున్న ప్రజల దృష్ట్యా మండల వ్యాప్తంగా ఉన్న రసాయన పరిశ్రమల నుంచి వస్తున్న వ్యర్థాలను అరికట్టడం కోసం కాలుష్య నియంత్రణ బోర్డుకు నోటీసులు ఇవ్వటానికి ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కోట పుష్పలత, వైస్ ఎంపీపీ పాక వెంకటేశం, సింగిల్ విండో చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, ఎండిఓ బాల శంకర్, ఎమ్మార్వో వీరబాయ, డిసిసిబి చైర్మన్ అందెల లింగం యాదవ్, సూపరింటెండెంట్ చంద్రమౌళి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## కంటి వెలుగు పట్ల శ్రద్ధ చూపాలి

మేళ్ళచెరువు జనవరి 13 (ప్రభాతవార్త

స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో శుక్రవారం జరిగిన మండలస్థాయి కంటి వెలుగు శిక్షణ సదస్సులో మండల వైద్యాధికారి డాక్టర్ గుగులోతు వేణుగోపాల్‌నాయక్ మాట్లాడుతూ వైద్యసిబ్బంది, ఆశాకార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు కంటి వెలుగుపథకం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, బాధ్యతాయుతంగా పని చేయాలని, ప్రజలందరికీ సక్రమంగా సేవలందించాలని కోరారు. కంటి వెలుగు పథకం కార్యక్రమాల గురించి, ఉపయోగాల గురించి సుదీర్ఘంగావివరించారు. ఈ సదస్సులో అన్ని గ్రామాల వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు ఘన స్వాగతం పలికి కెఎల్ఎన్ ప్రసాద్

కోదాడ రూరల్, జనవరి 13 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్‌శాఖ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్ హైదరాబాద్ నుండి విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దర్శనానికి వెళ్తున్న సందర్భంగా శుక్రవారం కోదాడలో కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కెఎల్ఎన్ ప్రసాద్ ఆహ్వాన ం మేరకు కాసేపు ఆగారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు నాయకులు ఘన స్వాగతం పలికి గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గౌడ్‌ల కోసం జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర స్థాయిలో లైసెన్స్‌లు ఇప్పించడంలో ముందంజలో ఉన్నందుకు గాను కెఎల్ఎన్ ప్రసాద్‌ను అభినందించారు. గౌడ కులస్తుల కోసం అనేక సంక్షేమ పథకాలు చేపట్టామని భవిష్యత్‌లో మరిన్ని సంక్షేమ పథకాలు చేపడతామని ముఖ్యమంత్రి కెసిఆర్ అండదండలు మనకు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కారింగుల అంజన్‌గౌడ్, సోమపంగు గణేష్, లక్ష్మణ్, పవన్‌కుమార్, సతీష్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, ఉయ్యాల వీరయ్య, వేలాద్రి



శ్రీనివాస్, ఎల్లయ్య, వెంకటేశ్వర్లు, సీతయ్య, బద్రి, సాలయ్యగౌడ్, పాపారావు, వీరవెంకటి, గుండు సురేష్. సంగిశెట్టి గోపాల్, మౌలానా, నాగేశ్వరరావు, గుండు అంజయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారికి ఘనంగా పంచామృతాభిషేకములు

మేళ్ళచెరువు జనవరి 13 ప్రభాతవార్త





స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాలలో భాగంగా మహాలక్ష్మిదేవి అమ్మవారికి, శ్రీదేవి భూదేవి భూనీలఅమ్మవార్లకుపంచామృతాభిషేకములు,సామూహిక కుంకుమార్చనలు, సహస్రనామఅర్చనలు, సప్తహారతులు, భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంతఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో నరగిరినాధుని నర్సింహాచార్యులు, తరుణాచార్యులు, కృష్ణమోహనాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నా న్నరు.

# రఘునాథపురం మండలం కోసం బీఏసీ ఆధ్వర్యంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వీరభద్రంకు వినతి

రాజాపేట, జనవరి 13, ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలోని స్థానిక రహదారి బంగ్లాలో శుక్రవారం రఘునాథపురం గ్రామాన్ని నూతనంగా మండలంగా ప్రకటన చేసే విధంగా ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని తెలంగాణ సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంకు రఘునాథపురం మండల సాధన జేఏసీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తమ్మినేని వీరభద్రం సానుకూలంగా స్పందించి తన పార్టీ తరపున పూర్తిస్థాయిలో ప్రభుత్వానికి నివేదన సమర్పించి నూతన మండల ప్రకటించేంత వరకు సహకరింస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రఘునాథపురం గ్రామ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్‌కుమార్, గ్రామ ఎంపీటీసీ బుడిగే రేణుక, పెంటయ్యగౌడ్, ,చిన్న గౌరాయిపల్లి ఉపసర్పంచ్ గంజిపాండు, రఘునాథపురం మండల జేఏసీ



నాయకులు గుర్రం సిద్ది రాములు, కట్కం నగేష్, చల్లూరు చిన్నపోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి జగదీష్‌రెడ్డి

సూర్యాపేట, జనవరి 13, ప్రభాతవార్త:



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉద్యోగుల సంఘం నూతన క్యాలెండర్‌ను తెలంగాణ రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఉద్యోగులందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ పతకం ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ బండి రామకృష్ణారెడ్డి, ఎడ్ల ముక్కంటి, సలహాదారుడు ఇరుగు నాగయ్య, జేఏసీ ప్రధాన కార్యదర్శి సుంకరి రాకేష్, బూరుగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# టీయూడబ్ల్యూజే 143 డివిజన్ కార్యవర్గం ఎన్నిక

డిండి, జనవరి 13 ప్రభాతవార్త



టీయూడబ్ల్యూజే 143 నల్గొండ జిల్లా అధ్యక్షులు గుండగోని జయశంకర్ గౌడ్, ఐజేయు నేషనల్ కౌన్సిల్ మెంబర్ సుధీర్ కుమార్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు మామిడి దుర్గాప్రసాద్ ల సమక్షంలో శుక్రవారం రోజున డిండి ఐబి గెస్ట్ హౌస్ నందు టియుడబ్ల్యూజే 143 డివిజన్ నూతన కమిటీ అధ్యక్షులుగా కొమ్మినేని ఆంజనేయులు యాదవ్, ప్రధాన కార్యదర్శిగా శ్రీరామదాసు మధుసూదనాచారి, కోశాధికారిగా సింగం నారాయణలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికకు సహకరించిన జిల్లా నాయకులకు రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# దళిత టీచర్‌ను అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలి

దేవరకొండ,13జనవరి,ప్రభాతవార్త:

నిజామాబాద్ కోటగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల దళిత ఉపాధ్యాయుడు మల్లిఖార్జున్‌ను కులం పేరుతో దూషించి బలవంతంగా గుడికి తీసుకువెళ్లి బొట్టు పెట్టించిన దుండగులను కఠినంగా శిక్షించాలని బహుజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం బహుజన సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహవద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయుడిని బలవంతంగా లాకెల్లి జై శ్రీరాం అనాలని,బొట్టు పెట్టుకోవాలని ఒత్తిడి చేశారని, ఇలాంటి ఆగడాలను అరికట్టి రాజ్యాంగ హక్కులను కాపాడాలని అన్నారు. ఉపాధ్యాయుడు మల్లిఖార్జున్‌పై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని,చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అధ్యక్షులు ఎర్ర అంజనేయులు, టి ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు ముదిగొండ ఎల్లేష్ మాదిగ, శ్రీరామదాస్ వెంకటాచారి, నేతాల అంజయ్య, కేశ్యానాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

# బండారు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు





నల్లగొండ, కల్చరల్,13జనవరి, ప్రభాతవార్త:

బండారు వెంకట సుబ్బయ్య, వెంకటమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బండారు చందన్,శ్రీవాస్తవ్ సహకారంతో విపస్య స్కూల్‌లో ఆటో డ్రైవర్లకు, వర్కర్లకు కబడ్డీ పోటీలను నిర్వహించడం హర్షించదగ్గ విషయమని బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్ గౌడ్,డాక్టర్ పుల్లారావు అన్నారు. చెర్లపల్లిలోని విపస్య స్కూల్లో శుక్రవారం బిజెపి పార్లమెంటు కన్వీనర్ బండారు ప్రసాద్, కంటి వైద్యనిపుణులు డాక్టర్ పుల్లారావు ఈ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధారుఢ్యం కలుగుతుందని అన్నారు. అనంతరం పోటీలలో గెలుపొందినవారికి బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతి దేంజర్ బాయ్స్ ఆటోవారికి 50వేలు,ద్వితీయ బహుమతి నార్కెట్‌పల్లి ఆటో యూనియన్‌కు 40వేలు, తృతీయ బహుమతి ఆంజనేయ యూత్ జైజైగౌడ్ యూత్‌లు 30వేలు అందుకున్నారు.ఆటోక్లబ్ వారికి ప్రోత్సాహక బహుమతులు 2లక్షల వరకు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో శక్తి వేదాంత అక్షజ్, బావిక్, సిద్ధార్థ రెడ్డి, కర్నాటి విష్ణు, పాలకూరి బాలరాజు,, బండారు శ్రీనివాస్ , కొండల్‌రావు, విపశ్య స్కూల్ ప్రిన్సిపాల్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

రుద్రంగి, ప్రభాతవార్త :

రుద్రంగి మండల కేంద్రానికి చెందిన 60 మంది లబ్ధిదారులకు మంజూరైన 60 లక్షల రూపాయల విలువైన కళ్యాణలక్ష్మి చెక్కులను ఎంపీపీ గంగం స్వరూప మహేష్, జడ్పీటీసీ గట్ల మీనయ్య, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. చెక్కుల మంజూరు పట్ల లబ్దిదారులు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందించిన ఎమ్మెల్యే పైళ్ల

వలిగొండ, ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పట్టణంలోని మల్లెపల్లికి చెందిన కొక్కుల సబితకు మంజూరైన లక్షరూపాయల చెక్కును భువనగిరి శాసనసభ్యుడు పైళ్ల శేఖర్‌రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి, ఏ.లింగస్వామి, కొమిరెల్లి సంజీవరెడ్డి, తుమ్మల వెంకటరెడ్డి, ఈతాప నర్సింహా, దొంతరబోయిన నర్సింహా, పాలెపాక భిక్షపతి, బుంగమట్ల సుధాకర్, పల్లెర్ల రాంచర్, గూడూరు శేఖర్‌రెడ్డి, కట్ట ప్రవీణ్‌కుమార్, శ్యామల, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముగ్గుల పోటీలు

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాల్లో భాగంగా శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని వివిధ రంగవల్లులను వేశారు. అనంతరం గెలుపొందిన విద్యార్థినీలకు బహుమతులు ప్రదానం చేశారు.

# అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలి

**-మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**

*వేములపల్లి, జనవరి 13 (ప్రభాతవార్త):*



మండల పరిధిలోని అన్ని గ్రామాలలో అర్హులైన పేదవారికి గతంలో ఇళ్ల స్థలాలకి పట్టాలు ఇచ్చి ఇళ్ల స్థలాలు కెటాయించి ప్లాట్లు చేయకుండా నిలిపి వేయడం జరిగిందని, ప్రస్తుతం ప్రభుత్వం పాలకులు వేరే అవసరాల రీత్యా పేదల ఇండ్ల స్థలాలను తీసుకోవడం సరికాదని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్ల స్థలాలు అందించి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలని వేములపల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ నిర్ణయంతో గతంలో పట్టాలు తీసుకున్నటు వంటి నిరుపేదలు ఇప్పుడు నష్టపోతున్నటు వంటి పరిస్థితి ఉత్పన్న మవుతుంది. కాబట్టి గతంలో పట్టాలు పొందిన అర్హులైన నిరుపేదలకు వెంటనే పట్టాల ప్రకా రంగా ఇళ్ల స్థలాలు కెటాయించి ప్రభుత్వం ప్రకటించిన డబుల్‌బెడ్‌రూం ఇండ్లు వీరందరికి మొదటి ప్రాధాన్యతలో ఇవ్వవలసిందిగా ఆయన కోరారు. లేని పక్షంలో పేదల పక్షాన ఎర్రజెండా అండగా ఉండి భవిష్యత్తులో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చ రించారు. అనంతరం తహశీల్దార్ వెంకటేశంకు వినతిపత్రం అంద జేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీపీఎం మండల కార్యదర్శులు పాదూరు శశిధర్ రెడ్డి, రొండి శ్రీనివాస్, వైస్ ఎంపిపి పాదూరు గోవర్ధన, స్థానిక ఎంపిటిసి చల్లబోట్ల చైతన్య, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యాక్షులు అంకెపాక సైదులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రమేష్, రెమిడాల భిక్షం, బొంగర్ల వెంకటయ్య, సైదులు, గోపి, బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-మాడ్గులపల్లి ఎస్ఐ కైగూరి నరేష్**

*మాడ్గులపల్లి, జనవరి 13 (ప్రభాతవార్త):*

సం క్రాంతి పర్వదినం సందర్భంగా మాడ్గులపల్లి మండల ప్రజలు ఊరికి వెళ్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలని మాడ్గులపల్లి ఎస్ఐ కైగూరి నరేష్ సూచించారు. శుక్రవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు వీలైనంత మేరకు ఇంట్లో విలువైన వస్తువులు నగదు బంగారు అభరణాలు పెట్టుకోవద్దని వాటిని బా ్యంకు లాకర్లో లేదా భద్రత ఉన్నచోట దాచుకోవడం ఉత్తమమని తెలిపారు. ఇంటిముందు తలుపులకు సెంట్రల్ లాక్ వేసి బయటకు పెట్టకూడదని ఇంటి తలుపుల ముందు చెప్పులు విడిచి ఉంచాలని బయటకి లోపల నుండి తాళం వేయాలని సూచించారు. ఇంటి బీరువాలో ఎట్టి పరిస్థితులు నగదు బంగారు అభరణాలు పెట్టవద్దని ఊరికి వెళ్లేటప్పుడు వాకిట్లో ముగ్గు వెసేటప్పుడు మెడలోని బంగారు అభరణాలు జాగ్రత్తగా చూసుకోవాలని, మీ ఇంట్లో మీకాలనీలో సీసీ కెమరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మీ గ్రామాలలో కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగు తున్నట్లు కనిపిస్తే తక్షణమే డయల్ 100కి కాల్ చేసి సమాచారం అందిచాలని తెలిపారు. యువకులు చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు దూరంగా ఉంటూ ప్రశాంత వాతావరణంలో సంక్రాంతి పండుగను జరుపుకోవాలన్నారు.

# ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి

**-మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి నివాళి**

*వేములపల్లి, జనవరి 13 (ప్రభాతవార్త):*



ఈనెల 1వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన వల్లంపట్ల రాములు కాలు విరగడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి రాములు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి, జడ్పీటిసిలు చింతకుంట్ల రాములు, చింతకుంట్ల లక్ష్మమ్మ, సిపిఎం మండల కార్యదర్శి పాదూరు శశిధర్‌రెడ్డి, స్థానిక సర్పంచ వల్లంపట్ల యూన్సీ ప్రవీణ్, ఎంపిటిసి మేక లలితరవి, వల్లంపట్ల పోచయ్య, చిట్యాల సురేందర్, కోలా పాపయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# లింగస్వామికి డాక్టరేట్

*చిట్యాల,13జనవరి,(ప్రభాతవార్త):*

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శివన్నగూడెం గ్రామానిక చెందిన రుద్రవరం లింగస్వామి ఉస్మానియా యూనివర్సిటీనుండి డాక్టరేట్ పట్టా పొందారు. అర్థశాస్త్ర విభాగంలో పిహెచ్‌డి పూర్తి చేసిన ఆయన లిడ్క్యాప్ షెడ్యూల్ కులాల జీవన విధాన మార్పుపై ప్రభావం అనే అశంపై ప్రొ. బి. సుదాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొంటూ చివరకు డాక్టరేట్ సాధించడం సంతోషంగా ఉందని, తన పరిశోధనకు సహకరించిన అర్థశాస్త్ర విభాగం ఉస్మానియా యూనివర్సిటీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ డాక్టరేట్‌ను మా అమ్మకు అంకితం చేస్తున్నానని అన్నారు.

# చిరుమర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

*చిట్యాల,13జనవరి,(ప్రభాతవార్త):*

చిట్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా చిరుమర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నికరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకటొరెడ్డి హజరువుతారని ఫౌండేషన్ వారు తెలిపారు. పట్టణంలోని మహిళలకు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పందిరి గీత, జిట్ట పద్మ, సిల్వర్ మౌనిక , టిఆర్ఎస్ పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు మొండె సుజాత, మాజి మార్కెట్ డైరెక్టర్ కోనేటి లింగమ్మ, బుద్ద విమల, పందిరి అర్చన తదితర మహిళలు పాల్గొన్నారు.

# దర్గా ఉర్సు గంధం ఉత్సవాలు

**..... పాల్గొన్న పిల్లి రామరాజుయాదవ్**

*నల్లగొండఅర్బన్,13జనవరి,(ప్రభాతవార్త):*



హజ్రత్ షావలి సయ్యద్ సాహెబ్ దర్గా షరీఫ్ ఉర్సు గంధం ఉత్సవాలలో భారాస పార్టీ నల్లగొండ టౌన్ ప్రెసిడెంట్,ఆర్‌కెపిస్ ఫౌండేషన్, చైర్మన్ 8వ వార్డు కౌన్సిలర్ పిల్లి రామరాజు యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతాలకతీతంగా హిందూ,ముస్లీంలు అందరూ పర్వరం గౌరవించుకోవాలని అన్నారు. తనను ఆహ్వానించి సత్కరించిన కమిటి సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజి కౌన్సిలర్‌లు ఇంతియాజ్ అలీ, మొయినొద్దిన్,అబిద్ అలీ,జియావుద్దిన్ , కట్టెల శివ,అబీద్ హైమద్, మతగురువులు , తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీల కరపత్రం విడుదల

*చిట్యాల,13జనవరి,(ప్రభాతవార్త):*

సంక్రాంతి పండుగ సందర్భంగా ఐద్వా,డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ బోగిరోజున ముగ్గులు,మెహంది పోటీలు నిర్వహించనున్నట్లు ఐద్వా రాష్ట్ర కమిటి సభ్యురాలు జిట్ట సరోజ అన్నారు.ఈ సందర్భంగా వారు పోటీల కరపత్రాలను మహిళా సంఘం సభ్యులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ కేంద్రంలోని మూడు ప్రధాన సెంటర్‌లైన సంతోష్‌నగర్,ముత్యాలమ్మగూడెం, బొడ్రాయి బజార్‌లలో ముగ్గుల పోటీలు, ఇందిరానగర్ కాలనీలో మెహంది పోటీలు ఉంటాయని ఆమె తెలిపారు.అనంతరం విజేతలకు ప్రథమ, ద్వితీయ, కన్సోలేషన్ బహుమతులు ఉంటాని ,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు కందుల అనిత, మేడి సుగుణమ్మ, దుర్గ, మేడి స్వరాజ్యం, లలిత, ఆండాలు, తదితరులు పాల్గొన్నారు.

# పురగిరి క్షేత్రియా క్యాలెండర్ ఆవిష్కరణ

*పెన్‌పహాడ్, జనవరి 13, (ప్రభాతవార్త):*



మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు ఆధ్వరనయంలో పురగిరి క్షేత్రియా సంఘం క్యాలెండర్‌ను శుక్రవారం ఆవ్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పెరిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పురగిరి క్షేత్రియా నాయకులు ఆర్తి శ్రీనివాస్, ఆర్తి కేశవులు, బిట్టు వీరయ్య, దొంగరి భిక్షమయ్య, దొంగరి భద్రయ్య, పిన్నని సైదులు, జానకిరాములు, కోటేశ్వరరావు, వీరభద్రయ్య, సైదులు, సైదయ్య, సత్యనారాయణ, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజలు సంక్రాంతికి అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ శ్రీను

*వేములపల్లి, జనవరి 13 (ప్రభాతవార్త):*

సంక్రాంతి పర్వదినం సందర్భంగా వేములపల్లి మండల ప్రజలు ఊరికి వెళ్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలని వేములపల్లి ఎస్ఐ శ్రీను సూచించారు. శుక్రవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు వీలైనంత మేరకు ఇంట్లో విలువైన వస్తువులు నగదు బంగారు అభరణాలు పెట్టుకోవద్దని వాటిని బా ్యంకు లాకర్లో లేదా భద్రత ఉన్నచోట దాచుకోవడం ఉత్తమమని తెలిపారు. ఇంటిముందు తలుపులకు సెంట్రల్ లాక్ వేసి బయటకు పెట్టకూడదని ఇంటి తలుపుల ముందు చెప్పులు విడిచి ఉంచాలని బయటకి లోపల నుండి తాళం వేయాలని సూచించారు. ఇంటి బీరువాలో ఎట్టి పరిస్థితులు నగదు బంగారు అభరణాలు పెట్టవద్దని ఊరికి వెళ్లేటప్పుడు వాకిట్లో ముగ్గు వెసేటప్పుడు మెడలోని బంగారు అభరణాలు జాగ్రత్తగా చూసుకోవాలని, మీ ఇంట్లో మీకాలనీలో సీసీ కెమరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మీ గ్రామాలలో కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగు తున్నట్లు కనిపిస్తే తక్షణమే డయల్ 100కి కాల్ చేసి సమాచారం అందిచాలని తెలిపారు. యువకులు చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు దూరంగా ఉంటూ ప్రశాంత వాతావరణంలో సంక్రాంతి పండుగను జరుపుకోవాలన్నారు.

# హరిత శుక్రవారం

*నల్లగొండఅర్బన్,13జనవరి,(ప్రభాతవార్త):*



హరిత శుక్రవారంలో భాగంగా శుక్రవారం మున్సిపల్ కమీషనర్ డా.కెవి.రమణాచారి సిబ్బందితో కలిసి పానగల్‌రోడ్డులోని 19వ వార్డు, సంజయ్‌గాంధీ నగర్ ప్రజలతో కలిసి మొక్కలు నాటి, నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ప్రజలు ప్రతి శుక్రవారం తమ ఇంటి పరిసరాలలో మొక్కలకు పాదులు తీసి నిటిని పోసి సంరక్షించుకోవాలని తెలిపారు. కమ్యూనిటీ హాల్‌లో కాంపౌండ్ వాల్,ఫ్యాన్లు,డోర్‌లు,కిటికీలు, నీటివసతికలరింగ్,లైటింగ్ తదితర వసతులు ఏర్పాటు చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. అదేవిదంగా 19వ వార్డు, సంజయ్‌గాంధీనగర్ ప్రాంతాలలో గల గ్రంథాలయ స్థలంలో ట్రీపార్కు ఏర్పాటుకు సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ గోగుల రాములమ్మ, కోఆప్షన్ సభ్యులు కొండూరి సత్యనారాయణ, మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాములు, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్‌కుమార్,బి. వెంకన్న, ఏసిపి నాగిరెడ్డి, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ సానిటరి ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, హరితహారం, మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.



## వాస్తవమ్మురా చిన్నన్న పుస్తక వితరణ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రధాన గ్రంథాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రముఖ కార్టూనిస్టు ఉపాధ్యాయుడు రచించిన " వాస్తవమ్మురా చిన్నన్న" కవితా సంపుటి పుస్తక వితరణ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా గ్రంథాలయ చైర్మన్ డా.చంద్రశేఖర్ గౌడ్‌కు పుస్తకాన్ని వితరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్టి కవితలు సందేశాత్మకంగా ఉన్నాయంటూ పుస్తకం యొక్క ప్రాశస్త్యాన్ని వివరించారు.ఈ సందర్భంగా పాఠకుల ఉపయోగార్థం చిన్నన్న పది కవితల పుస్తకాలను వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో బాబా,గడప చంద్రశేఖర్,రంజిత్,సిద్దార్థ,గ్రంథాలయ బాధ్యులు,విద్యావంతులు తదితరులు పాల్గొన్నారు.

## పలు మృతుల కుటుంబాలను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణ 10వ వార్డు లింగంపేట్‌కి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త సిరికొండ శంకర్ గుండె పోటుతో ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,అండగా ఉంటామని తెలిపిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వార్డుకి చెందిన అనుగంటి త్రివేణికి సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.1 లక్ష విలువగల చెక్కును లబ్దిదారుల ఇంటికి స్వయంగా వెళ్లి అందజేసిన ఎమ్మెల్యే.10వ వార్డుకి చెందిన పెద్ది ధర్మయ్య,పోచంపల్లి మల్లేషం అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే



డా.సంజయ్ కుమార్.అనంతరం జగిత్యాల రూరల్ మండలం మొరపల్లి గ్రామానికి చెందిన గోనేకాపు రైతు సంఘం అధ్యక్షులు తుర్క సతీష్‌రెడ్డి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి,సర్పంచ్ సత్తమ్మగంగారాం,గ్రామ శాఖ రాజిరెడ్డి,నాయకులు కమలాకర్‌రావు,తిరుపతి,వెంకటేష్,భాస్కరరావు,భీమారావు,రాజయ్య,శ్రీనివాస్ రెడ్డి,చిరంజీవి,నర్సయ్య,రమేష్,మహేష్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ధూళికట్టలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

ఎలిగేడు,ప్రభాతవార్త :

తెలంగాణ ప్రజలు సంస్కృతి సంప్రదాయాలను ఎక్కువ పాటిస్తారని ధూళికట్ట సర్పంచ్ గొల్లె కావేరి భూమేష్ అన్నారు. శుక్రవారం కంటి వెలుగు గ్రామసభ నిర్వహించారు.అనంతరం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామపంచాయతీ ఆవరణలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా మహిళలు వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. ముగ్గుల పోటీల్లో ప్రథమ బహుమతి పొందిన ఇరుగురాళ్ల సౌజన్య, ద్వితీయ బహుమతి భూసారపు ప్రభావతి,బూసారపు రేణుక,భోగి మల్లేశ్వరిలకు బహుమతులతో పాటు నగదును సర్పంచి కావేరి అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసమూర్తి,ఎంపీఓ అనిల్‌రెడ్డి,ఉపసర్పంచ్ మధుసూధన్‌రావు,వైద్యసిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు స్వశక్తి సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు కాపాడాలి

### సంఘటితంగా ఉంటేనే హిందూ సమాజం బలోపేతం ఆర్ఎస్ఎస్ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ పాక మురళి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు కాపాడాలని,హిందువులు సంఘటితంగా ఉంటేనే సమాజం బలోపేతం అవుతుందని ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ పాక మురళి అన్నారు.రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జగిత్యాల నగర శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సంక్రాంతి ఉత్సవం నిర్వహించారు.ఆర్ఎస్ఎస్ నగర సంఘ



చాలక్ జిడిగె పురుషోత్తం అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాక మురళి,ముఖ్య అతిథిగా విశ్వ బ్రాహ్మణ సంఘం జగిత్యాల జిల్లా కార్యదర్శి సంకోజి వెంకటరమణా చారి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధాన వక్త పాక మురళి సంక్రాంతి ఉత్సవ విశిష్టతను వివరించారు. సమాజం సంఘటితంగా ఉంటేనే హిందూ సమాజం బలంగా నిలబడగలుగుతుం దన్నారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకు హైందవ సమాజం మరింతగా జాగృతం కావాలని అన్నారు.రైతులు పాటిపంటలను పూజిస్తూ,కొత్త క్రాంతి కోసం ముందుకు సాగే సంక్రాంతి పండుగను ఉత్సాహంగా జరుపుకోవాలన్నారు.

## వైభవంగా గోదా రంగనాయకుల దేవి కళ్యాణం

### భక్తి శ్రద్ధలతో సామూహిక విష్ణు సహస్రనామా పారాయణం

జగిత్యాల,ప్రభాతవార్త :



ధనుర్మాసాన్ని ఉత్సవాల్లో భాగంగా గోదా రంగనాయకుల కళ్యాణాన్ని వేద బ్రహ్మోత్తములు వైభవంగా జరిపించారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ అష్టలక్ష్మి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీ గోదా రంగనాయకుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.ఆలయంలో ఉదయం మహిళలచే సామూహిక శ్రీవిష్ణు సహస్ర నామం పారాయణం భక్తి శ్రద్ధలతో గావించారు.సుహాసినిలచే సామూహిక కుంకుమా ర్చనలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు, భక్తులు,సత్సంగ్ సభ్యులు భజనలు అహుతులను అలరించాయి.కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రమేష్‌పాండే,నంబి నరసింహ చార్యులు,విష్ణు వర్ధనాచార్యులు,చిలుక ముక్కు సృజనాచార్యులు, వేణుమాధవాచార్యులు,కృష్ణచార్యులు,ఆధ్యాత్మిక వేత్త తవుటు రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ విద్యార్థులతో భోగి సంబరాల్లో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాలలో మొదటి విద్య సంవత్సరం వైద్య విద్యార్థులతో శుక్రవారం కలిసి భోగి సంబరాల కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,వైస్ ప్రిన్సిపల్ డేవిడ్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ గుడి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల రూరల్ మండల సోమనపల్లి గ్రామానికి పలు అభివృద్ధి పనులు సిసి రోడ్లు,డ్రైనేజిలు,కబరస్తాన్,ఎల్లమ్మ గుడి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని శుక్రవారం ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సింగం అరుణఅంజన్న,ఉపసర్పంచ్ గంగాధర్,శ్రీనివాస్‌రెడ్డి గ్రామస్తులు వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లయ్ చైర్మన్‌ను కలిసిన రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



సివిల్ సప్లయ్ చైర్మన్ సర్దార్ రవీంధర్ సింగ్‌ను కలిసి నూతన సంవత్సర,సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపినా తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ మాజీమంత్రి గొడిసెల రాజేశం గౌడ్.

## వైభవంగా గోదారంగనాథుల కళ్యాణం

ధర్మపురి, ప్రభాతవార్త :



ధర్మపురి శ్రీలక్ష్మినరసింహస్వామి దేవాలయంలో శేషప్ప కళావేదికపై శుక్రవారం అర్చకులు వేద పండితులు గోదారంగనాథుల కళ్యాణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. శేషప్ప కళావేదికపై స్వామివారి ఉత్సవ మూర్తులను ఆసీనులను చేసి పూలమాలలతో అలంకరించారు. మొదటగా పుణ్యహావచనం, పురుషసూక్తం, లక్ష్మీసూక్తంతో అభిషేకం నిర్వహించారు. అనంతరం మంత్రపుష్పం, తదితర కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం స్వామివారి కళ్యాణాన్ని నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని కళ్యాణోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు, అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## కోడి పందాలు నిర్వహిస్తే పీడీ యాక్టు నమోదు చేస్తాం

### - జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ

ఎలిగేడు,ప్రభాతవార్త :




సంక్రాంతికి పురస్కరించుకొని గ్రామాల్లో పరిసర ప్రాంతాల్లో కోడిపందాల ఆటలు నిర్వహిస్తే పీడీ యాక్ట్ నమోదుచేస్తామని జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం కోడిపందాలు ఆటలపై ప్రభుత్వ నిషేదం విధించిందని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి కోడిపందాల ఆటలు నిర్వహిస్తే చట్టం ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కోడిపందాల ఆటల్లో నష్టపోయి ఎందరో ఆత్మహత్య చేసుకోవడం వల్ల వాళ్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయని, పచ్చని సంసారాల్లో చిచ్చుపెట్టే కోడిపందాల ఆటలను ఆడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. మండలంలో పోలీస్ నిగా పెట్టామని పోలీస్ పెట్రోలింగ్ వాహనాల తనిఖీలు పోలీస్ పహారా ఏర్పాటు చేశామన్నారు.

# దోబుచులాడుతున్న పత్తి ధరలు

## -- గరిష్ట పత్తి ధర రూ. 8140

జమ్మికుంట, ప్రభాత వార్త:



ఈ సీజన్‌లో పత్తి ధరలు దోబుసులాడుతున్నాయి. గత పది రోజుల క్రితం తగ్గిన పత్తి ధరలతో పత్తి రైతులు దిగులు చెంది తలలు పట్టుకోగా మళ్లీ పెరిగిన ధరలతో పత్తి రైతులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సీజన్‌లో పత్తి ధరలు పెరిగినట్టే పెరిగి మళ్ళీ పతనమయ్యి మళ్ళీ ఈ వారం ధరలు పుంజుకుని కొద్దిపాటి తేడాలతో అటు ఇటుగా ధరలు నమోదు అవుతున్నాయి. సీజన్ ప్రారంభం నుండి పత్తి ధరలు నమోదు అవుతున్నాయి. సీజన్ ప్రారంభం నుండి పత్తి ధరలు ఆశాజనకంగా ఉండగా రైతులు ఆనంద పడ్డారు. కొద్దిపాటి తేడాతో పత్తి ధరలు కొన్నిరోజులు నిలకడగా కొనసాగాయి. కానీ పది రోజుల క్రితం పత్తి ధరలు భారీగా తగ్గుముఖం పట్టాయి. నిలకడ లేని పత్తి ధరలు రైతులను అయోమయానికి గురి చేస్తున్నాయి. కొద్ది రోజుల క్రితం రూ. 9200 పలికిన పత్తి ధర పది, పదిహేను రోజుల క్రితం రూ. 7400కు పడిపోయింది. అంటే సుమారుగా రూ. 1800 ధర తగ్గింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ధరల హెచ్చు తగ్గుల ప్రభావం వల్ల పత్తి ధరలు నిలకడగా ఉండలేకపోతున్నాయని వ్యాపారులు అంటున్నారు. జమ్మికుంట మార్కెట్‌లో శుక్రవారం గరిష్ట పత్తి ధర రూ. 8140 పలికింది. మార్కెట్ యార్డుకు 61 వాహనాలలో రైతులు 678 క్వింటాళ్ళ విడి పత్తిని మార్కెట్‌కు తీసుకురాగా గరిష్ట ధర రూ. 8140, మోడల్ ధర రూ. 8050, కనిష్ట ధర రూ. 7550 పలికింది. 10 మంది రైతులు 18 క్వింటాళ్ల గోనె సంచుల్లో పత్తిని విక్రయానికి తీసుకు వచ్చారు. గోనెసంచుల్లో తీసుకువచ్చిన పత్తికి గరిష్ట ధర రూ. 7800, మోడల్ ధర రూ. 7700, కనిష్ట ధర రూ. 6500 చెల్లించి ఖరీదు వ్యాపారులు కొనుగోలు చేశారు. పత్తి వ్యాపారులు బహిరంగ వేలం ద్వారా గరిష్ట ధర రూ. 8140, కనిష్ట ధర రూ. 6500 చెల్లించి పత్తిని కొనుగోలు చేశారు. రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్‌కు తీసుకువచ్చి అధిక ధరలు పొందాలని మార్కెట్ కార్యదర్శి రెడ్డి నాయక్ రైతులకు సూచించారు. శనివారం భోగి పండుగ ఆదివారం సంక్రాంతి పండుగ సోమవారం వ్యాపారుల కోరిక మేరకు కనుమ పండుగ సందర్భంగా వరుసగా మూడు రోజులు మార్కెట్ యార్డుకు సెలవు ప్రకటించారు. రైతులు మళ్లీ మంగళవారం పత్తిని మార్కెట్ యార్డుకు తీసుకురావాలని మార్కెట్ కార్యదర్శి రెడ్డి నాయక్ రైతులకు సూచించారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి

### -- జమ్మికుంట మండల ఇంచార్జీ, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని జమ్మికుంట మండల కాంగ్రెస్ ఇంచార్జీ, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి అన్నారు. టిపిసిసి, అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యానారయణ సూచన మేరకు జమ్మికుంట మండల ఇంచార్జీగా కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ను నియమించారు. దీనిలో భాగంగా గ్రామాల వారీగా కమీటిలను ఏర్పాటు చేశారు. మాచనపల్లి, బిజిగిరి షరీఫ్, పాపయ్యపల్లి, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమీటీలను వేయడం జరిగింది. ఇందులో నూతనంగా నియామకం అయిన మాచనపల్లికి చెందిన వేల్పుల ప్రశాంత్‌ని గ్రామ అధ్యక్షునిగా నియమించడం జరిగింది. బిజిగిరి షరీఫ్ గ్రామ అధ్యక్షుడిగా గోసేటి నాగభూషణం పాపయ్యపల్లి గ్రామానికి చెందిన వజ్జాపల్లి సంతోష్‌ని నియమించారు. ఈ కార్యక్రమంలో మడుపు మోహనచారి, గూడెపు సారంగపాణి, పుల్లూరి సదానందం, పూదరి శివ కుమార్ గౌడ్, పొన్నం చంద్రమౌళి గౌడ్, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి దాతల సహకారం

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలం లోని మాచనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లి గుడి నిర్మాణానికి మాచనపల్లి గ్రామానికి చెందిన తాటికంటి అశోక్ రూ. 10,121, శనిగరపు కొమురయ్య రూ. 10,016 విరాళం అందజేసినట్లు మాచనపల్లి పోచమ్మ గుడి ఆలయ కమిటి సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణ కమిటి సభ్యులు మాట్లాడుతూ.... దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాచనపల్లి ఎంపిటిసి రామారావు, మాజీ సర్పంచులు రాయమల్లు, పర్లపల్లి రమేష్, బోజ్జం తిరుపతి రెడ్డి, పర్లపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి నూతన ఆలయ అభివృద్ధికి విరాళాలు అందజేసిన దాతలు

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో జీర్ణోదారణ అయిన తర్వాత నూతన ఆలయ అభివృద్ధి కోసం దాతలు విరాళాలు అందజేయడానికి ముందుకు వస్తున్నారు. మున్సిపల్ కౌన్సిలర్ పొనగంటి రాము రూ. 11,116, మడిపల్లి గ్రామానికి చెందిన రామిడి సంజీవ రెడ్డి రూ.5వేలు, ఏబూసి శ్రీనివాస్ రూ. 1116, బొంతల సత్యనారాయణ (ఎస్ఐ)హిమ్మత్ నగర్ రూ. 10116, ఆకుల అశోక్ (బద్రి) రూ. 10001దాతలు విరాళాలు అందజేసి ఆలయ అభివృద్ధికి సహకరించినందుకు ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాణ కార్యదర్శి ఆకుల రాజేందర్, జమ్మికుంట సింగిల్‌విండో చైర్మన్ పొనగంటి సంపత్, పొనగంటి రవి, ఆకుల పోచాలు, పొనగంటి రాము, పొనగంటి శ్రీధర్, ముదాం తిరుపతి, స్వామి, ఆకుల సాయిలు, ముదం రవి, గుర్రపు రాజమల్లు సహకరించిన వారికి, వారి కుటుంబ సభ్యులకు శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు.

## రహదారుల నిర్మాణంపై ఎమ్మెల్యే రసమయి సమీక్షా

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



మానకొండూరు - అన్నారం రహదారుల పనులపై గురువారం క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే, డాక్టర్ రసమయి బాలకిషన్, ఎలక్ట్రిసిటి, రహదారులు, భవనముల శాఖ, మిషన్ భగీరథ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని రసమయి అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో కరీంనగర్ సుడా చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు, జడ్పిటిసి తాళ్ళపల్లి శేఖర్ గౌడ్, మానకొండూరు సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, ఉప సర్పంచ్ నెల్లి మురళి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అంధత్వాన్ని రూపుమాపడమే ప్రభుత్వ లక్ష్యం

ప్రభాతవార్త,గంగాధర..



తెలంగాణారాష్ట్రంలో ఉన్న ప్రజలందరికి కంటివెలుగు పరిక్షలు నిర్వహించి అంధత్వాన్ని రూపుమాపడమే తెలంగాణారాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం అని చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలం బూరుగుపల్లిలో కంటి వెలుగు కార్యక్రమం మాక్‌డ్రిల్‌ను పరిశీలించారు. ఈ నెల 18వ తేదీ నుండి కంటివెలుగు కార్యక్రమం ప్రభుత్వం ప్రారంభిస్తుందని అన్నారు. 100రోజులుగా ఈకార్యక్రమం ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాగి రమ్య మహిపాల్‌రావు, జెడ్‌పిటిసి సభ్యులు కొండగట్టు ఆలయకమిటి సభ్యులు పుల్కం అనురాధ నర్సయ్య, మండలపరిషత్ ఉపాధ్యాక్షులు రాజగోపాల్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ దూలం బాలగౌడ్, దూలం శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైలు బండి నుండి పడి వ్యక్తి మృతి

జమ్మికుంట, ప్రభాత వార్త:



శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తి(35) జమ్మికుంట - ఉప్పల్ రైల్వే స్టేషన్‌ల మధ్య మడిపల్లి గ్రామానికి దగ్గరలో గల రైల్వే గేట్ సమీపంలో బహుశ ఏదో రైలు బండి నుండి పడుటవలన చనిపోయి ఉంటాడని బావిస్తున్నట్లు రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ గంగారపు తిరుపతి తెలిపారు. మృతుడు ఎరుపు రంగు టీ షర్ట్ క్రీమ్ కలర్ ప్యాంటు, బ్లూ కలర్ స్వేటర్ ధరించి ఉన్నడని నలుపు, తెలుపు రంగు తల వెంట్రుకలు, చామన రంగు ఛాయా, కోళ ముఖం, మృతి చెందిన వ్యక్తి వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లేవని తెలిపారు. శవాన్ని హుజురాబాద్ గవర్నమెంట్ హస్పటల్ మార్చురీ రూమ్‌లో భద్రపరిచినట్లు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి గుర్తింపు వివరాలు తెలిసినచో జి. తిరుపతి రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ రామగుండం కి ఫోన్ నెంబర్లు 9949304574, 9440700039 తెలుపాలని కోరారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండలం పొలంపల్లి గ్రామానికి చెందిన నూనె సంపత్ కు 16వేల రూపాయలు, నాగం సారవ్వ కు 34వేలు రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ మంజూరు అవ్వగా సింగిల్ విండో చైర్మన్ రాధాకిషన్ రావు, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఖమ్మం కృష్ణ లు శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వట్టే రాజయ్య, పడాల సంతోష్, పప్పు నర్సయ్య, వెంగళ ఎల్లేష్, మావురపు రాజేందర్, గుంటి సంపత్, మహ్మద్ సలవోద్దిన్, గోద శ్రీనివాస్, ఆకుల సదానందం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ.... ఆపద సమయంలో ఆదుకుని సిఎం సహాయనిధి చెక్కులను మంజూరు చేసిన ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, సిఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని జగిత్యాల ఎమ్మెల్యేకు వినతి

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల రూరల్ మండలం సంగంపల్లి గ్రామ పెరక సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేసిన పెరక సంఘం కార్యవర్గ సభ్యులు. ఈ సందర్భంగా నిధులు మంజూరుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లవ్వ, మల్లయ్య, ఉపసర్పంచ్ వినోద్, పెరిక సంఘం అధ్యక్షులు అంకతి నర్సయ్య, ఉపాధ్యాక్షులు లచ్చన్న, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో ఎక్కడలేనని సంక్షేమ పథకాలు తెలంగాణలోనే

*భూదాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :*

తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాలలో కంటి వెలుగు ఒకటని, భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. త్వరలో జరగనున్న 2వ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు శుక్రవారం పట్టణంలోని స్థానిక బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. ఈ నెల 18 నుండి ఏప్రిల్ 6వ వరకు నిర్వహించబోయే కంటి వెలుగు కార్యక్రమంలో ప్రతి ఒక్కరికి చేరేలా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు స్వయంగా ప్రతి ఇంటికి వెళ్ళి కంటి సమస్య ఉన్న వారు, లేని వారు కూడా పరీక్షలు చేసుకునేలా సమస్యలు ఉన్న వారికి చికిత్స తో ఆపటు కళ్ల జోడు కూడా ఉచితంగా ఇస్తామని ప్రోత్స హించి వారిని తీసుకురావాలని పిలుపునిచ్చారు. మండల, నియోజకవర్గ వ్యాప్తంగా గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి ప్రతీవార్డులో ఈ క్యాంపులు 4 రోజుల పాటు పెడుతున్నామని, ప్రజలు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా అందరూ బాధ్యతగా వ్యవహరించి విజయవంతం చేయాలని



అధికారులను, పార్టీ కేడర్‌ను ఆదేశించారు. అనంతరం మండల వ్యాప్తంగా కళ్యాణలక్ష్మికి అర్హులైన లబ్ధిదారులను ఉద్దేశించి అన్ని వర్గాల ఆడపడుచుల పెద్ద కేసిఆర్ కానుక ఈ కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ స్కీం అని కొనియాడుతూ .. దేశంలో ఏ ప్రభుత్వం చేయలేని సరికొత్త స్కీములను ప్రవేశపెట్టిన ఘనత తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్‌దేనని ప్రశంసించారు.

ఈ సమావేశంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ .. మండలంలోని ప్రతి గ్రామంలో 90 శాతం వరకు సీసీ రోడ్డు అండర్ గ్రాండ్ డ్రైనేజీలు పూర్తి అయ్యాయని, ఇంత గొప్పగా అభివృద్ధి చేసిన ఎమ్మెల్యేకు మళ్ళీ పట్టం కట్టాలని ప్రత్యర్థికి డిపాజిట్ కూడా దక్కకుండా చేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే చేతులమీదుగా చరణం చెందిన మార్కండేయ నగర్‌కాలనీ వాసి మెరగు



లక్ష్మణ్ (35) కుటుంబానికి చేనేత భీమా ద్వారా మంజూరైన రూ.5లక్షల చెక్కును అందజేశారు. అలాగే కళ్యాణలక్ష్మి (36), షాదీ ముబారక్ (1) చెక్కులను, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వచ్చిన కుట్టుమిషన్‌లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాక వెంకటేశం, జడ్పీటీసీ కోట పుష్పాలత, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ లింగం యాదవ్, మన్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్‌లు కొంగరి కృష్ణ, పెద్దల చక్రపాణి, కర్నాటి రవీందర్, గుండు మధు, సామల మల్లారెడ్డి, మోటే రజిత, కుడికాల అఖిల, దేవరాయ కుమార్, కో.ఆప్షన్ సభ్యులు జల్ది నర్సింహా, సయ్యద్ అజహార్, వంక మామిడి ఎంపీటీసీ బత్తుల మాదవి శ్రీశైలంగౌడ్, పెద్దగూడెం మన్నే పద్మరెడ్డి, తహసిల్దార్ వీరబ్బాయి, ఎండీవో బాలాశంకర్, ఎంపీవో, ఆర్ఐ వెంకట్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ ఎల్.భాస్కర్‌రెడ్డి, పీహెచ్‌సీఎంవో యాదగిరి, భారాస మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి చిలువేరు బాలనర్సింహా, టౌన్ ప్రెసిడెంట్ సీత వెంకటేశం, కార్యదర్శి గునిగంటి మల్లేశం, చిట్టిపోలు శ్రీనివాస్, చేనేత సెల్ అధ్యక్షుడు అంకంపాడు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, భారాస నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

---

# చిక్కుల్లో చిన్న గ్రామం

## ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయలోపం
## నిర్లక్ష్య ధోరణిలో కార్యదర్శి
## గ్రామంలో అభివృద్ధి శూన్యం

*అనంతగిరి, జనవరి 13 ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం 30 రోజుల ప్రణాళిక, పల్లె ప్రగతి వంటి కార్యక్రమాలను చేపట్టి గ్రామాల అభివృద్ధికి చేయూతనిస్తే స్థానిక సర్పంచ్, ఉపసర్పంచ్‌ల మధ్య సమన వ్యయలోపం, విధులలో నిర్లక్ష్యం వహిస్తున్న కార్యదర్శి వలన మండల పరిధిలోని వసంతాపురం, దాని ఆవాస గ్రామం తెల్లబండ తండాలో అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయితీ పాలకవర్గం ఏర్పడినప్పటి నుండి సర్పంచ్, ఉనసర్పంచ్ మధ్య సమన్వయం లోపించిందని దీంతో అతి చిన్న గ్రామమైన వసంతాపురం చిక్కుల్లో చిక్కుకుందని, గ్రామంలో యువకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెల్లబండ తండాలో మురికి కాలువలు శుభ్రం చేయడం లేదని గతంలో మురుగు కాలువల్లో తీసిన మట్టిని తరలించడంలో నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నారని ప్రభుత్వం చెత్తను తరలించడానికి ట్రాక్టర్‌ను ఏర్పాటు చేస్తే ట్రాక్టర్ చెత్తను తరలించడంలో ఆడపాదడపా కనిపిస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో డ్రైనేజి వ్యవస్థ సరిగా లేదని వీటికి తోడు స్వచ్ఛభారత్, స్వచ్ఛ గ్రామం కేంద్ర ప్రభుత్వ నినాదాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు విస్మరించారని పేర్కొంటున్నారు. గిరిజన గ్రామం కావడంతో వీధులు అపరిశుభ్రంగా ఉన్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామ కార్యదర్శి సర్పంచ్‌తో అనుకూలంగా వ్యవహరిస్తున్నారని గ్రామంలోని సమస్యలను పరిష్కరించడంలో జాప్యం చేస్తుందని, గతంలో కార్యదర్శి నిర్లక్ష్య వైఖరిపై ఉన్నతాధికారులకు ఫిర్యాధు చేసినప్పటికీ కార్యదర్శి పనితీరు మారలేదని ఆవేదన వెలిబుచ్చుతున్నారు. కార్యదర్శి ఇంటింటికి తిరిగి ఇంటి పన్నులు వసూలు చేయాల్సి ఉండగా ఆసరా పెన్షన్ ఇచ్చే వద్దనే ఇంటి పన్నులు వసూలు చేస్తున్నారని, వృద్దుల వద్ద నుండి ఇంటి పన్నులు వసూలు



చేయడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం పరిశుభ్రత పేరుతో డిఎస్‌ఆర్ యాప్‌ను రూపొందిస్తే దానిని కూడా నిర్వీర్యం చేసి తప్పుడు రిపోర్టులు ఉన్నతాధికారులకు అందిస్తున్నారని ఆరోపించారు. గ్రామంలో నీటి సరఫరా సరిగా లేదని, ప్రధాన పైప్‌లైన్ లీకై నీటి సరఫరా చేస్తే మురుగు నీరు వస్తుందని గ్రామస్తులు వాపోతున్నారు. పలుమార్లు ఈ విషయమై కార్యదర్శికి సమస్యను విన్నవించినప్పటికీ సర్పంచ్ దగ్గరకు తీసుకెళ్లి సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తుందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాభివృద్ధి కోసం డంపింగ్ యార్డులు, వైకుంఠదామం, మొక్కల పెంపకం, పల్లె ప్రకృతి వనాలు, హరితహారం పథకంలో భాగంగా వీధుల్లో ఉన్న మొక్కలకు సంరక్షణ కరువైందని పర్యవేక్షించాల్సిన అధికారులు చూసీచూడనట్లు వదిలేస్తున్నారని దీంతో గ్రామంలో పంచాయితీ కార్యదర్శి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అభివృద్ధికి ఆటంకంగా మారుతున్నా దుర్భరమైన పరిస్థితి నెలకొందని విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. గ్రామస్తులు పలుమార్లు ఉన్నతాధికారలకు కార్యదర్శిపై ఫిర్యాధు చేసినప్పటికీ పట్టించుకోకపోవడం కొసమెరుపు. బలవంతంగా ఇంటి పన్నులు వసూలు చేస్తున్నారు: మంగ్య, తెల్లబండ తండా(కెడిడి 01) గ్రామంలో పంచాయితీ కార్యదర్శి పెన్షన్‌లు ఇచ్చే దగ్గర వృద్దుల వద్ద నుండి ఇంటి పన్నులు వసూలు చేస్తున్నారు. ఇంటింటికి తిరిగి ఇంటి పన్నులు వసూలు చేయాల్సిన అధికారులు పెన్షన్‌లపై ఆధారపడి జీవిస్తున్న వారి వద్ద నుండి బలవంతంగా ఇంటి పన్నులు వసూలు చేస్తున్నారు. యువకులు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలిగిన వారి వద్ద నుండి ఇంటి పన్నులు వసూలు చేసి వృద్దులను ఇబ్బందులకు గురి చేయకుండా ఉండాలి.

---

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం



*మట్టంపల్లి జనవరి 13 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహి ంచారు. భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు,లక్ష్మి నర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు

*తుంగతుర్తి, జనవరి 13, ప్రభాతవార్త:*

తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ దంపతులు శుక్రవారం ఉదయం తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మరింత అభివృద్ధి



చెందాలని అదే విధంగా దేశ రాజకీయాల్లో కేసీఆర్ చేస్తున్న ప్రతి అడుగు విజయం సాధించాలని, వెంకటేశ్వరస్వామి వారి ఆశీస్సులు సీఎం కేసీఆర్‌పైన తెలంగాణ రాష్ట్రంపైన మరి ముఖ్యంగా తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలపైన ఉంటూ ప్రజలందరూ సుబిక్షంగా ఉండాలని భగవంతున్ని ప్రార్దించారు. ఈయన వెంట జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక యుగందర్‌రావు దంపతులు కూడా ఉన్నారు.

# సీసీ రోడ్డు మంజూరు చేసిన మంత్రి జగదీష్‌రెడ్డి



*సూర్యాపేట, జనవరి 13, ప్రభాతవార్త:*

ట్రస్ట్ భవన్ వరకు అడిగిన వెంటనే సీసీ రోడ్డు మంజూరు చేసి రోడ్డు నిర్మాణం పూర్తి చేయించిన రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంట్లకండ్ల జగదీష్‌రెడ్డిని ట్రస్ట్ అధ్యక్షులు గాలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యులు శుక్రవారం క్యాంపు కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు లైఫ్ స్టయిల్ క్రిష్ణమూర్తి, వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్, కోశాదికారి బాగ్యశ్రీ వెంకన్న, ఇసి మెంబర్ గాలి